జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 130 విశాఖపట్నం మంగళవారం 25 జనవరి 2022 8 పేజీలు వెల : 5.00

## కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం..!

### ఒకట్రెండు రోజుల్లో 26 జిల్లాలకు నోటిఫికేషన్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం కాబోతోంది. దీనికి సంబంధించి రెండు రోజుల్లో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రతి లోక్‌సభ నియోజక వర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేస్తామంటూ ఎన్నికల మేనిఫెస్టోలో వైఎస్సార్సీపీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు అడుగులు వేస్తున్నారు.ఎట్టకేలకు ఈ హామీకి సంబంధించిన నోటిఫికేషన్ జారీ అవుతోంది. రేపు లేదా ఎల్లుండి.. రెండురోజుల్లో నోటీఫికేషన్ జారీ చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల సమాచారం. రాష్ట్రంలో మొత్తం 25 లోక్‌సభ నియోజకవర్గాలుంటే.. 26 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసేదిశగా ప్రక్రియ ప్రారంభమైనట్లు స్పష్టమవుతోంది. అరకు పార్లమెంట్ సెగ్మెంట్ భౌగోళిక రిత్యా చాలా విస్తారమైనది కావడంతో.. ఆ నియోజకవర్గాన్ని రెండు జిల్లాలుగా చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అక్కడక్కడ భౌగోళిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని చిన్న చిన్న మార్పులు- చేర్పులు ఉంటాయని తెలుస్తోంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా పరిపాలనను ప్రజలకు చేరువ చేయాలంటే..ఇప్పుడున్న జిల్లాలతో పాటు కొత్త జిల్లాల ఏర్పాటు అవసరమని ఇంతకు ముందు వైసీపీ ప్రభుత్వం స్పష్టం చేసింది కూడా. అందుకు అనుగుణంగా ఈ ప్రక్రియకు అన్ని విధాలుగా సిద్ధమవుతోంది.



## బుద్ధా వెంకన్న అరెస్ట్..

విజయవాడ: టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న ను పోలీసులు అరెస్ట్ చేశారు. గుడివాడ క్యాసినో వ్యవహారంలోమంత్రి కొడాలినాని , డీజీపీ గౌతమ్ సవాంగ్ లపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా సోమవారం ఉదయం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన బుద్ధా వెంకన్న గుడివాడ క్యాసినో వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

(మిగతా 2లో..)

## జనవరి 26న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిర్వహించనున్న

# మాక్ అసెంబ్లీ కి సర్వం సిద్ధం



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనులకు రాజ్యాధికారం సాధించే దిశగా నిర్విరామంగా కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిర్వహిస్తున్న రెండవ మాక్ అసెంబ్లీ విజయవాడ బసవపున్నయ్య భవన్ లో జనవరి 26 న జరుపుటకు సర్వం సిద్ధం చేశారు. బహుజనులు శాసన సభలలో నాయకులైతే బహుజనాభివృద్ధికి ఎలా తోడ్పడుతారో కంటికి కట్టినట్లు చూపించడానికి ఈ మాక్ అసెంబ్లీ తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవేశపెట్టాల్సిన బిల్లుల గురించి చర్చించేందుకు మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా,మంత్రివర్గంగా ,ప్రతిపక్షాలుగా పాత్రలు నిర్వర్తించనున్న బహుజన నాయకులు రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మొదటి రోజు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు బిల్లులపై చర్చించారు. మాక్ అసెంబ్లీలో పాల్గొనే ప్రతీ ఒక్క సభ్యునికి మాక్ అసెంబ్ల కిట్ ను అందజేసే భాగంగా గా సోమవారం మాక్ అసెంబ్లీ కిట్ ను రిలీజ్ చేశారు.

(మిగతా 2లో..)

## మహేష్ బ్యాంక్ సర్వర్ హ్యాక్..

### రూ. 12 కోట్లు హాంఫట్



హైదరాబాద్: మహేష్ బ్యాంక్ సర్వర్ హ్యాక్ అయింది. రూ.12 కోట్లు మాయం అయ్యాయి. మహేష్ బ్యాంక్ మెయిన్ సర్వర్?ను సైబర్ కేటుగాళ్ళు హ్యాక్ చేసిన వెంటనే ఆ 12 కోట్లను 100 వేరు వేరు బ్యాంక్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేశారు. దీంతో మహేష్ బ్యాంక్ యాజమాన్యం.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. బ్యాంకుల్లోని డబ్బులు మాయం చేయడంతో పాటు అమాయక ప్రజలను కూడా మోస్తున్నారు. తమకు లోన్ వచ్చిందని, కొంత ఎమౌంట్ జమ చేస్తే పూర్తి డబ్బులు తీసుకోవచ్చని ప్రజలకు ఫోన్ కాల్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసులు ఎన్ని సూచనలు చేసిన ప్రజలు మాత్రం మోసపోతూనే ఉన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన హైదరాబాద్ నగర వాసులు సైబరాబాద్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. కానీ పరిష్కారాలు మాత్రం కావటంలేదు. సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే చాకచక్యంగా బయటపడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏపీలో వీకెండ్..లాక్..!



విజయవాడ జనవరి 24, :కరోనా మహమ్మారి రోజురోజుకు విజృంభిస్తోంది. మొన్నటి వరకు తగ్గుముఖం పట్టిన కరోనా రక్కసి ఇప్పుడు మరోసారి రెక్కలు చాస్తోంది. కరోనా వైరస్ కొత్త కొత్తగా రూపాంతరాలు చెంది ప్రజలపై విరుచుకుపడుతోంది. ఫస్ట్ వేవ్ తరువాత డెల్టా వేరియంట్ తో కరోనా ప్రజలను సెకండ్ వేవ్ రూపంలో భయభ్రాంతులకు గురిచేసింది. అంతేకాకుండా డెల్టా వేరియంట్ ఫస్ట్ వేవ్ కంటే 3 రెట్లు వేగంగా వ్యాప్తి చెంది ప్రపంచ దేశాలను సైతం తాన్ ముందు మోకరిల్లేలా చేసింది. అయితే ఇటీవల సౌతాఫ్రికాలో కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వెలుగులోకి వచ్చిన తరువాత తగ్గుముఖం పట్టిన కరోనా కేసులు మరోసారి పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఒమిక్రాన్ వేరియంట్ దాని ప్రభావాన్ని చూపుతుండడంతో అధికంగా కరోనా కేసులు నమోదవుతున్నాయి.

(మిగతా 2లో..)



## ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్‌కు కరోనా

న్యూఢిల్లీ: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) చీఫ్ శరద్ పవార్ కరోనా బారినపడ్డారు. వైద్య పరీక్షల్లో తనకు కరోనా పాజిటివ్ వచ్చినట్టు పవార్ ఒక ట్వీట్‌లో తెలియజశారు. అయితే ఆందోళన పడాల్సిన పని లేదని అన్నారు. వైద్యుల సలహా ప్రకారం చికిత్స తీసుకుంటున్నట్టు 81 ఏళ్ల పవార్ చెప్పారు. కొద్దిరోజులుగా తనను కలుసుకున్న వారు ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## రిపబ్లిక్ డే పరేడ్ మార్గదర్శకాలు జారీ



న్యూఢిల్లీ: ఈనెల 26న రాజ్‌పథ్‌లో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరయ్యే వారి కోసం ఢిల్లీ పోలీసులు సోమవారంనాడు మార్గదర్శకాలు జారీ చేశారు. వ్యాక్సినేషన్ డోస్‌లు పూర్తిగా వేయించుకుని ఉండాలని, 15 ఏళ్ల లోపు పిల్లలను అనుమతించేది లేదని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఫేస్ మాస్క్‌లు ధరించడం, సామాజిక దూరం పాటించడం సహా కోవిడ్ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలని ఓ ట్వీట్‌లో ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. హవాలా లావాదేవీలు...లక్నోలో ఐటీ దాడులువిజటర్ల కోసం సీటింగ్ బ్లాక్‌లు ఉదయం 7 గంటలకు తెరుస్తారని, లిమిటెడ్ పార్కింగ్ కారణంగా విజిటర్లు కార్‌పూల్ లేదా టాక్సీలను వినియోగించాలని మార్గదర్శకాల్లో సూచించారు. వాలీడ్ ఐడెంటిటీ కార్డులు తెచ్చుకోవాలని, సెక్యూరిటీ తనిఖీలకు సహకరించాలని పేర్కొన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియాలోనూ రిమోట్ కంట్రోల్డ్ కార్ లాక్ కీలు డిపాజిట్ చేసే వీలు కల్పించినట్టు తెలిపారు. కాగా, రిపబ్లిక్ డే సందర్భంగా 27,000 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తున్నామని, ఎలాంటి ఉగ్రవాద దాడులు చోటుచేసుకోకుండా చర్యలు పటిష్టం చేసామని ఢిల్లీ పోలీస్ కమిషనర్ రాకేష్ ఆస్థానా తెలిపారు. 71 మంది డీసీపీలు, 213 మంది ఏసీపీలు, 753 మంది ఇన్‌స్పెక్టర్లు పరేడ్ కోసం మోహరించినున్నారని, వీరికి 65 కంపెనీల సీఓపీఎఫ్‌లు సహకరిస్తాయని చెప్పారు.

## పీఆర్సీపై పిటిషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం కాదు



అమరావతి: పీఆర్సీపై దాఖలైన పిటిషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం కాదని, అదే సమయంలో విభజన చట్టానికి సంబంధించిన పిటిషన్ కూడా కాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇది వ్యక్తిగత సర్వీస్‌కు సంబంధించిన మేటర్ కాబట్టి ఈ కోర్టులో విచారించలేమని తేల్చి చెప్పింది. ఈ పిటిషన్‌ను వేరొకరికి రిఫర్ చేయాలంటూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అమానుల్లా, జస్టిస్ భానుమతి తెలిపారు.

ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తికి రూ.28 వేల జీతం పెరిగిందన్నారు. ప్రభుత్వంపై రూ.10,860 కోట్ల భారం పడుతుందని పేర్కొన్నారు. 2018లో ఉద్యోగుల జీతాల కోసం రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తే.. ఇప్పుడు ఆ ఖర్చు రూ.68 వేల కోట్లకు చేరిందన్నారు. ఉద్యోగులకు ఇవ్వకూడదన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని, పునర్విభజన చట్టంలో హెచ్‌ఆర్‌ఏ ఇంత పర్సెంటేజ్ ఇవ్వాలని పేర్కొనలేదని పేర్కొన్నారు. పీఆర్సీపై ఏపీ జేఏసీ దాఖలు చేసిన పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సోమవారం విచారించింది. ఈసందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. కొత్త పీఆర్సీతో జీతాలు తగ్గాయా? పెరిగాయా? చెప్పండని పిటిషన్ దారులను హైకోర్టు ప్రశ్నించింది. పూర్తి సమాచారం

(మిగతా 2లో..)



## ఆడపిల్ల వద్దనుకుంటే సమాజం అమ్మ లేని అనాథ అవుతుంది : పి.డి.సి.సి. బ్యాంక్ మేనేజర్ వాసుదేవసింగ్




చీరాల(ఒంగోలు) : ఆడపిల్ల వద్దనుకుంటే, సమాజం అమ్మ లేని అనాథగా మారుతుందని, పి.డి.సి.సి. బ్యాంక్ మేనేజర్ వాసుదేవసింగ్ అన్నా రు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని, ఏపీ మోడల్ స్కూల్ ఈపురుపాలెం నందు, జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు ఒంగోలు వారి నిర్వహణలో, అవగాహన సదస్సు, జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. పిడిసిసి బ్యాంక్ మేనేజర్ వాసు దేవ సింగ్ అధ్యక్షతన జరిగిన, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ వి.వెంకటరమణ మాట్లాడుతూ, సమా జంలో బాలికల పాత్ర కీలక మైనదని, విద్యార్థి దశలోనే తమ తమ లక్ష్యాలను ఎంచుకుని, ఉన్నత స్థాయికి చేరుకునేందుకు, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ, అవసరమైన రుణాల కోసం బ్యాంకులో వడ్డీ లేదని తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ కె.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, కుటుంబంలోబాలికల పాత్ర, బాలికలు–చదువులు అనేఅంశంపై, ఆర్థికఅక్షరాస్యతపై, ఎఫ్ఎల్సి.లీలాకృష్ణ అవగాహన కల్పించారు.మొక్కలఆవశ్యకతను తెలియజేస్తూ మొక్కలను పంపిణీచేసి, స్కూల్ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఏపీమోడల్స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల,పిడిసిసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ హేమలత,స్కూల్టీచర్స్ సౌజన్య,డానియేలు,ప్రొటెక్ట్ సంస్థ కార్య దర్శిఎన్.చంద్రారెడ్డి, కోఆర్డినేటర్ ఏం.శ్రీరామమూర్తి, కార్డ్ససంస్థ అధ్యక్షులు ఎన్.కోటేశ్వరరావు,బాలికలు,వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బుద్ధా వెంకన్న అరెస్ట్..

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి సందర్భంగా గుడివా డలో కొడాలి నాని ఆధ్వర్యలో క్యాసినో నిర్వహించారని, అందులో డీజీపీ గౌతమ్ సవాంగ్ కు వాటా ఉందని , అందుకే కొడాలి నానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అదేవిధంగా చంద్రబాబు ఇంటిగేటు తాకితే కొడాలి నాని శవాన్ని ఇంటికి పంపిస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ వ్యాఖ్యలపై వివరణ కోరేందుకు ఉదయమే బుద్ధా ఇంటికి వెళ్లారు పోలీసులు. కాగా అరెస్ట్ సమయంలోనూ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు బుద్ధా వెంకన్న. తాను మాట్లాడిన మాటలు పచ్చి నిజాలంటూ.. డీజీపీ జగన్ కు తొత్తుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కాగా ఆయనను అరెస్ట్ చేస్తున్నారన్న విషయం తెలియగానే పార్టీ కార్యకర్తలు, నేతలు భారీగా ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఏపీలో వీకెండ్..లాక్..!

(మొదటి పేజీ తరువాయి)

ఒమిక్రాన్ వేరియంట్ భారత్ లోకి కూడా ప్రవేశించి పలు రాష్ట్రాల్లో సైతం ఒమిక్రాన్ కేసులు నమోదవుతున్నాయి.ఒమిక్రాన్ ప్రభావంతో ఏపీలో కూడా భారీగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. ప్రతి రోజు 10వేలకు పైగా కొత్త కరోనా కేసులు నమోదవుతుండడం ఆందోళన కలిగించే విషయం. మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో భారీగా కరోనా కేసులు పెరుగుతుండడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నైట్ కర్ఫ్యూ, వీకెండ్ లాక్ డౌన్ లు విధించడంతో కరోనా కేసులు తగ్గడం మొదలుపెట్టాయి. అయితే ఇప్పటికే ఏపీలో నైట్ కర్ఫ్యూ అమలులో ఉంది. అయినప్పటికీ కరోనా కేసులు అధికంగా నమోదవుతుండడంతో.. ఇక వీకెండ్ లాక్ డౌన్ విధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో విద్యాసంస్థలకు కూడా సెలవులు ప్రకటించలేదు. కరోనా కేసులు తగ్గకపోతే ఏపీలో వీకెండ్ లాక్ డౌన్ అనివార్యమే..!

## పీఆర్సీపై పిటిషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా పిటిషన్ ఎలా వేస్తారని, అయినా పీఆర్సీని సవాల్ చేసే హక్కు ఉద్యోగులకు లేదని స్పష్టం చేసింది. పీఆర్సీ నివేదిక బయటకు రాకుంటే ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించింది. తదుపరి విచారణను మధ్యాహ్నం 2:15కి వాయిదా వేసింది. ఉద్యోగ సంఘాల నేతలు తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. అంతకుముందు కోర్టులో ఇరు వర్గాలు తమ వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం పీఆర్సీ ఇవ్వలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విభజన చట్టం ప్రకారం హెచ్ఆర్ఏ ఇవ్వలేదని అన్నారు. ఇక ఏపీ అడ్వకేట్ జనరల్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. పీఆర్సీపై ఉద్యోగులు ప్రభుత్వాన్ని ఎలా బెదిస్తారని వాదించారు. సమ్మెకు వెళ్తామని ఉద్యోగులు ప్రభుత్వాన్ని బెదిరించడమే కాకుండా కోర్టులో రిట్ పిటిషన్ ఎలా వేస్తారని ప్రశ్నించారు. అంగన్వాడీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఏజీ కోర్టుకు దృష్టికి తెచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించిందని, అయితే, చర్చలను రాబోమని చెప్తున్నారని కోర్టుకు తెలిపారు.

### జనవరి 26న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిర్వహించనున్న

# రెండవ మాక్ అసెంబ్లీ కి సర్వం సిద్ధం



(మొదటి పేజీ తరువాయి)

వారిలో ముఖ్యమంత్రి, ,గవర్నర్ ,ప్రతిపక్ష నాయకుడు గా బాధ్యతలు నిర్వహించనున్న నాయకులకు కిట్ ను PARS నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీతా మహాలక్ష్మి పార్ సిడబ్ల్యూసి మెంబర్, దాసరి కేశవ రావు పార్స్ సభ్యులు మరియు బీసీ నాయకులు ,నమ్మి అప్పారావు పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ జి మురళీకృష్ణ పార్స్ కోఆర్డినేటర్ ఆంధ్ర ప్రదేశ్, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ట్రెజరర్ గురజాల శ్రీనివాసరావు, పార్స్ సభ్యురాలు గురజాల రమాదేవి , ఏ నారాయణ రావు, పార్స్ వైస్ ప్రెసిడెంట్, షేక్ సమీరా పార్స్ మహిళా విభాగం కన్వీనర్, ప్రతాప్ కుమార్ , పార్స్ సభ్యులు గుంటుపల్లి ఉ మామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గోవాలో వేడెక్కిన రాజకీయం


గోవా బీజేపీలో అసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. వచ్చే నెలలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి తన అభ్యర్థుల జాబితా ప్రకటించింది. రాష్ట్రంలోని మొత్తం 40 శాసన సభ స్థానాలకు గాను గురువారం 34 అభ్యర్థుల పేర్లు వెల్లడించింది . ఐతే, ఎప్పటి లాగే ఇది కొందరికి రుచించలేదు. దాంతో పార్టీలో అంతర్గత తిరుగుబాటు మొదలైంది.సిట్టింగ్ మినిస్టర్ తో పాటు మాజీ సిఎం కుమారుడు, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఒక డిప్యూటీ సీఎం భార్య పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేశారు. ఓ మాజీ ముఖ్యమంత్రి కూడా అదే బాటలో నడిచేందుకు సిద్ధమైనట్టు సమాచారం. ఈ నేతలందరూ తమ తమ నియోజకవర్గాలలో రెబల్ అభ్యర్థులుగా బరిలో దిగే యోచనలో ఉన్నారు.గోవా లోని ప్రమోద్ సావంత్ ప్రభుత్వంలో పిడబ్ల్యుడి మంత్రి దీపక్ పౌస్కర్, డిప్యూటీ స్పీకర్ ఇసిడోర్ ఫెర్నాండెజ్ , డిప్యూటీ సిఎం చంద్రకాంత్ కవ్లేకర్ భార్య సావిత్రి కవ్లేకర్, మాజీ ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ కుమారుడు ఉత్పల్ పారికర్ బీజేపీకి గుడ్‌బై చెప్పిన వారిలో ఉన్నారు.పార్టీ నుంచి బయటకు వచ్చిన ఉత్పల్ పారికర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పనాజీ నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. బీజేపీ నుంచి నిష్క్రమించటం కష్టమైన నిర్ణయమే అయినా తప్పలేదని అన్నారు. ఐతే, పనాజీ నియోజకవర్గంలో ఉత్తమ అభ్యర్థిని బరిలో దించితే తాను పోటి నుంచి వైదొలిగేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు ఉత్పల్.ఉత్పల్ తండ్రి మనోహర్ పారికర్ దాదాపు పాతకేళ్లు ప్రాతినిధ్యం వహించిన పనాజీ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిత్వాన్ని ఆశించిన ఉత్పల్‌కు పార్టీ మొండిచేయి చూపటం తీవ్ర వేదనకు గురిచేసింది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతానని ఆయన ప్రకటించటం గోవా రాజకీయాలలో చర్చనీయాంశంగా మారింది.ఉత్పల్ పారికర్ కోరుకుంటున్న పనాజీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అటనాసియో మోన్సెరేట్ కు బీజేపీ టికెట్ ఇచ్చింది. ఈయన 2019లో కాంగ్రెస్‌ని వీడి బీజేపీలో చేరారు. ఐతే, ఆయనపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. మైనర్ బాలిక రేప్ కేసు కూడా ఉంది ఆయనపై. అలాంటి వ్యక్తికి బీజేపీ టికెట్ ఎలా ఇచ్చిందన్నది ఆయన ప్రశ్న.2019 లో మనోహర్ పరికర్ మృతితో పనాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. అప్పుడు కూడా ఉత్పల్‌కు పార్టీ టికెట్ దక్కలేదు. ప్రజా మద్దతు ఉన్నా కూడా తన అభ్యర్థిత్వాన్ని పార్టీ నిరాకరించింది. ఐనా పార్టీ నిర్ణయాన్ని గౌరవించానన్నారు.ఉత్పల్ పారికర్ రాజీనామాతో గోవా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆయనను తమ పార్టీ టికెట్ పైనే పోటీ చేసేలా నచ్చ చెప్పేందుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. పనాజీ కాకుండా వేరే చోటు నుంచి పోటీ చేయాలని పార్టీ సూచిస్తోంది. కానీ, తన తండ్రిని ఆదరించిన స్థానమే కావాలని ఆయన పట్టుపటట్టారు. మరోవైపు, గోవాలో బలపడాలని ప్రయత్నిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఉత్పల్ పారికర్‌ని పార్టీలోకి ఆహ్వానించింది. ఆప్ అభ్యర్థిగా పనాజీ నుంచి పోటీ చేయాలని కోరింది. మరి ఆయన నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.నిజానికి, గత ఐదేళ్లలో గోవాలో జరిగినన్ని ఫిరాయింపులు మరెక్కడా జరగలేదు. మొత్తం నలభై మంది ఎమ్మెల్యేలలో 24 మంది పార్టీ మారారు. అంటే ఎన్నికైన శాసన సభ్యులలో 60 శాతం మంది గెలిచిన పార్టీకి పంగనామాలు పెట్టి మరో పార్టీలోకి మారారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఎన్నడూ ఇలా జరగలేదు.గత ఐదేళ్లలో గోవా శాసన సభ్యుల ఫిరాయింపులు చూస్తే ప్రజానిర్ణయానికి ఏమాత్రం విలువ లేదని అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో ఓటు అలంకార ప్రాయం మాత్రమే అని చెప్పటానికి ఇంతకన్నాగొప్ప ఉదాహరణ ఉంటుందా. రాజకీయ క్రీడలో ఎప్పుడూ నేతలే గెలుస్తారు..ప్రజలే ఓడిపోతారు.. ఓడిపోతూనే ఉంటాడు.2017-22 మధ్య కాలంలో ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలలో విశ్వజిత్ రాణే, సుభాష్ శిరోద్కర్, దయానంద్ సోప్టే కూడా ఉన్నారు. కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన వీరు తరువాత బీజేపీలో చేరారు. 2019లో పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌ని వీడి బీజేపీలో చేరారు. వారిలో సీఎల్పీ లీడర్ చంద్రకాంగ్ కేవ్లేలకర్ కూడా ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కాదుమహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజిపి) ఎమ్మెల్యేలు దీపక్ పౌస్కర్ (సంవోర్డెం), మనోహర్ అజ్‌గావ్‌కర్ (పెర్నెం) కూడా ఇదే సమయంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు.సాలిగావ్ కు చెందిన గోవా ఫార్వర్డ్ పార్టీ (జిఎఫ్‌పి) నేత జయేష్ సల్గోంకర్, మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి నాయక్ ఇటీవల అధికార బీజేపీలో చేరారు. మరో మాజీ సిఎం, కాంగ్రెస్ నాయకుడు లూయిజిన్‌హో ఫె లేరో ఇటీవల కాంగ్రెస్ నుంచి టీఎంసీలోకి వెళ్లారు. 2017లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) టికెట్‌పై గెలిచిన మాజీ సిఎం చర్చిల్ అలెమావో కూడా ఇటీవల టిఎంసికి మారారు.మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే అలెక్సో రెజినాల్డో లౌరెన్కో కూడా తృణమూల్ కండువా కప్పుకున్నాడు. అయితే, ఆయన టీఎంసీ కి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్‌లోకి రావాలనుకున్నారు, కానీ తీసుకోలేదు. వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఈ మొత్తం ఫిరాయింపుల పర్వంలో కాంగ్రెస్ పార్టీయే అత్యధికంగా నష్ట పోయింది2017 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ 14 సీట్లు సాధించగా, బీజేపీ సారధ్యంలోని ఎన్‌డీఏ 13 సీట్లు గెలిచింది. ఐనా, అధిక స్థానాలు గెలిచిన కాంగ్రెస్‌కు అధికారం దక్కనీయకుండా పోస్ట్ పోల్ మేనేజ్‌మెంట్‌తో బీజేపీ తిరిగి పవర్‌లోకి వచ్చింది. ఈ ఐదేళ్లలో కాంగ్రెస్ బలం 17 నుంచి 2 సీట్లకు పడిపోగా..13 సీట్లు గెలిచిన బీజేపీ బలం 27కు చేరటం విచిత్రం.దీనిని కాంగ్రెస్ చేతకాని తనం అనాలో?బీజేపీ రాజనీతి అనాలో ఎప్పటికీ అర్థం కాదు. గత ఐదేళ్లలో జరిగిన జంపింగ్ జపాంగ్‌లను చూస్తే ఓటు ఎవరికి వేయాలో సామాన్యుడికి అర్థం కాదు. ఓటేసిన పార్టీలో అతడు ఎలాగూ చివరి వరకు ఉండడనే భావన ఇప్పటికే వచ్చింది. గోవా రాజకీయాలను చూస్తే ఇదే అర్థమవుతుంది

## చంద్రబాబును సీఎంను చేసేంతవరకు, విశ్రమించే ప్రసక్తే లేదు

### – టిడిపి పార్టీ పరిశీలకులు సలగల రాజశేఖర్
### – ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



చీరాల(ఒంగోలు) : తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు , పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నేతృత్వంలో, టీడీపీ ని అధికారం లోకి తెచ్చి, చంద్రబాబు ను సీఎంను చేసేంతవరకు, విశ్రమించే ప్రసక్తే లేదని, టిడిపి పార్టీ పరిశీలకులు సలగల రాజశేఖర్ బాబు, టిడిపి నాయకులు అన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ పరిశీలకులు రాజశేఖర్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల



ఆశాజ్యోతి, తెలు గు దేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన, నారా లోకేష్ జన్మదిన వేడుకలను, ప్రత్యేకించి తెలుగు యువత ఆధ్వ ర్యంలో నిర్వ హించడం, ఎంతో ఆనందకరమైన విషయం అన్నారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు నాయకత్వంలో, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రతి ఒక్కరూ సైనికునిలా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అవలంబిస్తున్న, ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజల్లోకి తీసుకువెళ్లి, వారికి వాస్తవ పరిస్థితి వివరించేందుకు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. తొలుత ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా, భారీ కేక్ కట్ చేసి, అందరికీ పంచి పె ట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్ లు సంపూర్ణ ఆరోగ్యంతో పార్టీ కార్యక్రమాల్లోచురుకుగా పాల్గొనేందుకు హాజరయ్యేలా, దీవించాలని దేవుడి ని ప్రార్థించారు. నిరంతరం తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీకి ఆశాకిరణం అయిన నారా లోకేష్ కు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, వారు దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు కౌతవరపు జనార్ధన్, మాజీ జెడ్పిటిసి సభ్యులు గుద్దంటి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ రఘునాథ్ బాబు, టిడిపి నాయకులు నాసిన వీరభద్రయ్య , డేటా నాగేశ్వరరావు, ఉసురుపాటి సురేష్, లావేటి శ్రీనివాస్ తేజ, కిషోర్, సాయి, టిడిపి నాయకు లు, కార్యకర్తలు, నందమూ రి అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జైబీమ్ చిత్రం ఆస్కార్ అవార్డ్ రేసులో వుండడం ప్రశంసనీయం: ఎస్ మల్లి

కావలి జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి :ప్రపంచ వ్యాప్తంగా 200దేశాలలో జైబీమ్ చిత్రం విజయవంతంగా ఆడటంతో ఆస్కార్ అవార్డుకు అన్ని అర్హతలతో 276 సినిమాలను పూర్తిగా పరిశోధించగా భారతదేశంలో నిర్మించిన జైభీమ్ చిత్రం ముందువరుసలో ఉండటం ఎంతో ప్రశంసనీయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి సోమవారం తెలిపారు. కులవ్యవస్థమూలంగా ఆదిపత్య కులాల వారు పోలీసుల ద్వారా దళితులను, గిరిజనులను, ఎలా చిత్రహింసలు పెడుతున్నారో డబ్బు ఉన్న భూస్వాములు చట్టాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో మానవ హక్కులను ఎలా హరించబడుతున్నాయో కళ్ళుకట్టినట్లు చూపించారని తెలిపారు. జైబీమ్ సినిమాను ఆస్కార్ అవార్డుకు జ్యూరీ సభ్యులు మొదటి లిస్టులో మొదటిపేరు ఉండటం అంతర్జాతీయ స్థాయిలో భారతకులవ్యవస్థలో గిరిజనుల అణిచివేతలో తెలియచేస్తుందని తెలిపారు. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు తప్పకుండా వస్తుందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా లోగో ఆవిష్కరణ




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి24: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా లోగోను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా విజృంభిస్తున్న తరుణంలో ప్రింటర్ యాజమాన్యంతో పాటు పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలకు కూడా భద్రత కల్పించేలా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిద్దామని ,అందరూ సమైక్యంగా ఉ ంటూ ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా కరోనా కష్టాలు జయించేలా ముందుకు సాగాలని కార్యవర్గ సభ్యులు సూచించారు.ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలలో గల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొలస సుధాకర్, ప్రధాన కార్యదర్శి పాగోలు దేవరాజ్, ఫౌండర్ కార్యదర్శి బండ్ల కిరణ్ ,జిల్లా కోఆర్డినేటర్ మానుకొండ ప్రసాద్ ,వెస్ట్ జోన్ అధ్యక్షుడు రేపాక కళ్యాణ్, కోశాధికారి పిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు హనుమాన్ జంక్షన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రెడ్డి ఫ్లెక్స్ అధినేత పాతగుంట కృష్ణారెడ్డి క్లాసిక్ ప్రింటర్స్ అధినేత నాగేశ్వరరావు వీకే ఫ్లెక్స్ రంజిత్ తదితరులు పర్యవేక్షించారు

## అసలైన పేగుబంధానికి నిలువెత్తు సాక్ష్యం జీ తెలుగు వారి 'కళ్యాణం కమనీయం'




గుంటూరం,ప్రజాపాలన ప్రతినిధి : అమ్మని మించి దైవం ఉన్నదా? అని పాటలలోనే కాదు నిజజీవితంలో కూడా ప్రతీఒక్కరు అనుకోకుండా ఉ ండరు. అమ్మ ఎవరు, తను ఎలా ఉంటుంది, తన ప్రేమెలా ఉంటుందో తెలియకుండా పెరిగితే ఆ జీవితం ఎలా ఉండబోతుంది? జీ తెలుగు ఎప్పుడు కూడా గుండెకు హత్తుకొనే కథలను తనదైన శైలిలో ప్రదర్శించడంలో ప్రఖ్యాతిగాంచింది. అందుకే ఈసారి ఒక వైవిధ్యమైన ధారావాహికతో మన ముందుకి రాబోతుంది. అమ్మ కోసం అన్వేషిస్తున్న ఇద్దరి కూతుళ్ల కథ ఇది. తన పిల్లలని ఏనాటికైనా కలుసుకోవాలనుకునే ఒక అమ్మ వేదన ఈ కథ. అంతేనా, అమ్మ ప్రేమ ఎంత నిజమో, నిజమైన ప్రేమ కూడా అంతే అని చెప్పే జీ తెలుగు వారి సీరియల్ – 'కళ్యాణం కమనీయం'. ఈ 31 జనవరి నుంచి రాత్రి 7:30 గంటలకు మీ అభిమాన ఛానెల్లో ప్రసారం కానుంది.

## ఆర్ పి హెచ్ కాలనీ వాసులకు త్వరలో స్థిరాస్థి హక్కు పత్రం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి24: బాపులపాడు వీరవల్లి శాలివాహన కాలనీ , ఆర్ పి హెచ్ కాలనీ వాసులకు స్థిరాస్థి హక్కు పత్రం త్వరలో అందజేయనున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. వీరవల్లి పలు కార్యక్రమాల్లో పాల్గోన్న ఎమ్మెల్యే వంశీ వీఆర్వో , గ్రామ పార్టీ నాయకులుతో చర్చించారు. నివాస పత్రాలు త్వరగా సిద్ధం చేయాలని వారం రోజుల లోపే కాలనివాసులకు అందజేసే కార్యక్రమం ఉంటుందన్నారు. శాలివాహన కాలనీ వాసులు సమస్యలను అయన దృష్టి తీసుకువచ్చారు. ఇళ్ల స్థలం , ఫీంఛన్లు రానివారు అర్జీలు ఇచ్చారు. దైవ స్వరూపి ప్రార్థన మందిరం వార్షికోత్సవం సందర్భంగా పాస్టర్ ఏలియా కుటుంబ సభ్యులతో కలిసి కేకు కట్ చేశారు. ఇద్దరు చిన్నారులకు అన్న ప్రసన్న చేశారు. అనంతరం సుంకర నాగేంద్ర ఇంటికి వెళ్లి ఇద్దరు కుమారులు అశ్వీరదించారు. ఇటివల మరణించిన రాయి అంజమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాయి సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఆక్వా వర్సిటీకి మొదటి విడతగా 100 కోట్లు



నరసాపురం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : నర్సాపురం వేములదీవి లో నిర్మించనున్న ఆక్వా యూనివర్సిటీ కి సంబంధించిన అధికారులతో శాసనసభ్యులు ముదునూరు ప్రసాదరాజు తన కార్యాలయంలో సోమవారం ఓఎస్డి ఓగిరాల సుధాకర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆక్వా యూనివర్సిటీ నిర్మాణం కొరకు రూ.400 కోట్లకుగాను తొలిదశలో రూ.100 కోట్లు నిధులతో ఆక్వా యూనివర్సిటీ నిర్మాణ పనులకొరకు టైండర్లను పిలుస్తున్నామని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏకైక ఫిషరీస్ యూనివర్సిటీ వేములదీవి ఆక్వా యూనివర్సిటీ అని శాసనసభ్యులు అన్నారు. ఏప్రిల్ నెల నుండి ఫిషరీస్ కోర్స్ యొక్క తరగతులను ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. యూనివర్సిటీ క్యాంపస్ ప్రారంభం అయ్యేలోపు తాత్కాలిక తరగతుల నిర్వహణకు పితానిమెరక, కొత్త నవరసపురంలో అనువుగా ఉన్న భవనాలను శాసనసభ్యులు, ఓఎస్డి తో కలిసి పరిశీలించారు. తీర ప్రాంతానికి సుందర వదనంగా ఆక్వా యూనివర్శిటీ తీర్చి దిద్ది తీరప్రాంత అభివృద్ధికి యువతీ, యువకులకు మంచి కోర్సు ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయని ఈ ప్రాంత రూపురేఖలు మారబోతున్నాయని శాసనసభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాంబాబు, డిఈ పి వర్మ , మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, జెడ్పిటిసి బొక్కారాధాకృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు దొంగ మురళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు సోమవారం గాంధీనగర్, రైల్వే స్టేషన్, వాంబే కాలనీ మాతృదేవో సంస్థ వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత సంవత్సరం కాలంగా 100మందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దాతలు పుప్పాల సాంబశివరావు, శివమ్మ ల సహకారంతో అన్నవితరణ కార్యక్రమం జరిపించామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు, దత్తిజ్యోతి, ఏనుగుల వెంకట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన నాయకులు..



రాజమహేంద్రవరం ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్,వైస్సార్సీపీ ఎస్సి సెల్ పార్లమెంటరీ మాసా రామ్ జోగ్,దళిత రత్న మాజీ కార్పొరేటర్ కాశి నవీన్ కుమార్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు బొంత శ్రీహరి, గుడ్ కేర్ సంస్థ అధ్యక్షురాలు కావూరి వరలక్ష్మి చేతుల మీదగా ప్రజాపాలన దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన తెలుగు దినపత్రిక ప్రజల్లో మరింత ప్రజాదరణ పొందాలని అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వాస్తవాలను చూపించాలని,ప్రజల సమస్యలు వెలికి తీయడం లో పరిష్కారనికి పత్రికలు దోహదపడతాయి అని వారు అన్నారు. ప్రజా పాలన దినపత్రిక సంస్థ ప్రస్తుత మార్కెట్ రంగంలో మరింత ముందుకు సాగాలని యాజమాన్యనికి, జిల్లా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,తగరం సురేష్ కుమార్,వెంట్రపాటి సురేష్ కుమార్ ,ఆసరా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్. టి. ఐ. 2005 రాష్ట్ర నూతన కమిటీ శ్రీకాకుళం జిల్లాలో సమావేశం



శ్రీకాకుళం ప్రజా పాలన ప్రతినిధి : ఆర్. టి. ఐ. 2005 రాష్ట్ర నూతన కమిటీ శ్రీకాకుళం జిల్లాలో సమావేశం మరియు అవగాహన సదస్సు జిల్లా కార్యదర్శి రాంబాబు. ఆదివారం నాడు శ్రీకాకుళం లో హొటల్ గ్రాండ్ లో రాష్ట్ర అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. మరో ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి కోటేశ్వరరావు మాట్లాడుతూ %తీఆ% 2005 పై అందరికీ అవగాహన ఉ ండాలన్నారు రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం కోసం ఈ యాక్ట్ ను పౌరులందరూ ఉపయోగించుకోవాలి అన్నారు.ఆర్టిఐ యాక్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ త్వరలో మండలాల వారీగా కమిటీని ఏర్పాటు చేసి ఈ చట్టంపై అవగాహన కల్పిస్తామన్నారు జిల్లా కమిటీ పాల్గొన్నారు.

## పులిశెట్టి మరణం సాంస్కృతిక రంగానికి తీరనిలోటు

కావలి జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : ఆధ్యాత్మిక పుస్తక రచయిత, నటుడు పులిశెట్టి సుబ్బారావు మృతికి ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి పుష్పాంజలి ఘటించారు. పులిశెట్టి సుబ్బారావు స్టూడియో వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ప్రముఖ పాత్రికేయులు ఎస్ జయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కావలి గ్రామదేవత కలుగోళశాంభవి దేవి, ముందరపొట్టెమ్మ, పెనుగొండమ్మ, కొండబిట్రగుంట శ్రీ ప్రసన్నవెంకటేశ్వరస్వామి చరిత్ర, నెల్లూరు బారాషాహిద్ దర్గా చరిత్రను అక్షరరూపం ఇచ్చి పుస్తకాలను వ్రాసి భావితరాలకు ఎంతగానో ఉపయోగపడే విధంగా పుస్తకాలను పంచిపెట్టారు. కావలికి రాష్ట్రస్థాయి కీర్తితెచ్చిపెట్టారని నాటకరంగా కళాకారుడిగా ఎన్నో అవార్డులు అందుకున్నారని తెలిపారు. అనంతరం ఎస్ బాబురావు మాట్లాడుతూ సుబ్బారావు మరణం ఎంతో విచారకరమని కావలి కళామాతల్లి ముద్దు బిడ్డను కోల్పోయామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నున్నా మురళీ, మల్లికార్జున రెడ్డి, అబ్దుల్ అలీమ్, పూనూరు శ్రావణ్, అభినవ రెడ్డి, సాయిబాబా, మాలకొండారెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.


## ప్రజా పాలన దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన పట్టణ ప్రముఖులు



పొన్నూరు జనవరి24 (ప్రజా పాలన ప్రతినిధి) :నిరంతరం ప్రజా సమస్యలపై కలం ఎక్కుపెట్టి ప్రభు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమస్యల పరిష్కారానికి ముందుండి, పాఠకుల మన్ననలను పొందుతున్న ప్రజాపాలన దినపత్రిక 2022 నూతన క్యాలెండర్ ను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అత్తోట దీప్తి ఆవిష్కరించారు. అలానే పట్టణంలోని మార్కెట్ సెంటర్లో వైసిపి ముస్లిం యువ నాయకుడు షేక్ జానీ భాష తదితరులు ప్రజా పాలన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం కలంతో పోరాడుతూ సమస్యలు పరిష్కార దిశగా పయనిస్తున్న ప్రజాపాలన దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## శాంతిభద్రత అధికారులతో నేరసమీక్ష సమావేశం





రాజమండ్రి అర్బన్ ప్రజా పాలన ప్రతినిధి:జనవరి 25:రాజమండ్రి అర్బన్ జిల్లా ఎస్పీ ఐశ్వర్య రస్తోగి ఐ.పి.ఎస్., వారు శాంతి భద్రతలకు సంబందించిన పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ, రాజమహేంద్రవరం అర్బన్ జిల్లాలో నమోదు అయిన ముఖ్యమైన కేసుల గురించి, షెడ్యూల్ కులములు తెగలుకు చెందినా వారి పై జరిగిన నేరముల గురించి, పెండింగ్ ట్రయిల్ కేసులు, మిస్సింగ్ కేసులు,ఎన్. డి.పి.ఎస్ కేసుల పురోగతి, ఆస్థి చోరి కేసుల, వాటి యొక్క దర్యాప్తు, నిందితుల అరెస్టులు వాటికి సంబందించి సమీక్ష నిర్వహించినారు.ఈ నేర సమీక్ష సమావేశంలో అర్బన్ జిల్లాలో జరిగిన అన్ని నేరములకు సంబంధిచి నేరనివారణ గురుంచి రాత్రి గస్తి, పెట్రోలింగ్ నిర్వహణ, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ రేగ్యులెషన్ గురుంచి మరియు అన్ని ముఖ్య కూడలిలో, అపార్ట్మెంట్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, డిఎస్పీలు, సి.ఐ లు మరియు యస్.ఐ లతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు ఆదేశములు ఇవ్వడ మైనది. ఈ నేరసమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్.పి లా అండ్ ఆర్డర్ కె. లతా మాధురి ,జోనల్ డి.ఎస్.పి లు, సి.ఐ లు మరియు యస్.ఐ లు హాజరు అయినారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## ప్రజాపాలన దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్



చందోలు(పిట్టలవాని పాలెం)ప్రజాపాలన :మండల పరిధిలోని చందోలు సచివాలయం నందు సోమవారం నూతన సంవత్సర 2022 ప్రజాపాలన దినపత్రిక క్యాలెండర్ ను రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి ఒక్క విషయాలను వెలికి తీసి పరిష్కరించే దిశగా ప్రజా పాలన దినపత్రిక కృషి చేస్తుందన్నారు. ఈ సంధర్భంగా ప్రజా పాలన దినపత్రిక కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌరీ దేవీ విజయకుమారి మునీర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు వీరేంద్రబాబు, విఆర్ఓ అమానుల్లా, సచివాలయ సిబ్బంది, మండల ప్రజాపాలన రిపోర్టర్ షేకే ఆదం, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ అనాధ ఆశ్రమము లో పిల్లలకు, వృద్ధుల కు ఆర్థికంగా సహాయం




రాజుపాలెం. ప్రజా పాలన :నెమలిపురి గ్రామానికి చెందిన గంగవరపు పేరయ్య మనవడు చైతన్య కృష్ణ పుట్టినరోజు సందర్భంగా రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో ఆదివారం మధ్యాహ్నం పూట విద్యార్థినీ విద్యార్థులు వృద్ధులు మధ్య కేక్ కట్ చేసి కాస్మోటిక్ విద్యార్థులకు అందజేశారు అదే విధంగా వారి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగవరపు భాస్కర్ ఆశ్రమ నిర్వాహకులు గరిగిపాటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో అల్లాడుతున్నాం... వైద్య సదుపాయాలు కల్పించాలి: మురికిపూడి గ్రామప్రజలు



చిలకలూరిపేట: (ప్రజాపాలన)మండలంలోని మురికిపూడి గ్రామంలో విష జ్వరాలతో పలువురు ప్రజలము అల్లాడి పోతున్నామని అక్కడి స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంత ప్రజలంతా వ్యవసాయేతర పనులపై ఆధారపడి ఉంటామని, పట్టణానికి వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితి నెలకొని ఉందని వైద్య శాఖ అధికారులు స్పందించి సకాలంలో వైద్యం అందించాలని అక్కడి ప్రజలు వాపోతున్నారు. అసలే చలి కాలం దానికి తోడు కరోనా ,ఒమిక్రాన్ లాంటివ్యాధులు వస్తున్నాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖ అధికారులు తెలియపరుస్తున్నారాని,కానీ వైద్య సహాయం అందించడంలో అధికారులు మాత్రం విఫలమవుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో గ్రామంలో విలేజ్ క్లీనిక్ భవనాన్ని అధికారులు ఏర్పాటు చేశారుకాని ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు అని సాధ్యమైనంత త్వరగా ప్రారంభం చేసి సంబంధిత అధికారులు స్పందించి పేద ప్రజలకు వైద్యం అందించాలని అంటున్నారు.

## ఘనంగా పరిటాల రవి వర్ధంతి కార్యక్రమం



నందిగామ జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లో రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సో మవారం నాడు ఉదయం స్వర్గీయ పరిటాల రవి వ ర్ధంతి కార్యక్రమంలో భాగంగామాజీ శాసన సభ్య రాలు శ్రీమతి తంగిరాల సౌమ్యఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించినఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూఅణగారిన వర్గాలకు అండగా నిలిచిన నాయకుడు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లనే నినాదంతో అన్న నందమూరి తారకరామా రావుప్రారంభించిన తెలుగుదేశం పార్టీలో చేరి తన చి వరిశ్వాస వరకూ ప్రజల కోసం, పార్టీ కోసం పనిచేసి ప్రజానేతగా నిలిచారు. పార్టీకి పూర్వవైభవం తీసుకు రావడం, ఆంధ్రప్రదేశ్ ప్రగతికి దోహదపడటమే పరి టాల రవీంద్రకి మనమిచ్చే ఘననివాళి అని సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా కౌ న్సిలర్లు, మహిళ నేతలు, తెదేపా నేతలు పాల్గొన్నా రు.

# విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వాలి : జనసేన



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-రాష్ట్రంలో కరోనా కేసులు రోజు రోజుకు ప్రమాదకరంగా పెరుగుతున్న ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ లేకుండా పాఠశాలలు నిర్వహించడం వలన కరోనా బారిన పడుతున్న పిల్లల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుందని విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వాలని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా తెలిపారు, సోమవారం రోజు మండల కేంద్రమైన గోనెగండ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కరోనా కేసుల పెరుగుదల వలన పిల్లల తలితండ్రులు భయాందోళనకు గురవుతున్నారని చాలా వరకు పాఠశాలలకు పిల్లలను పంపించడం లేదని కరోనా బారినపడి బాధపడుతున్న పిల్లల సంఖ్య క్రమంగా పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నప్పటికి తమ బిడ్డల ఆరోగ్యం విషయంలో తల్లి తండ్రులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిగణించి కరోనా తగ్గుముఖం పట్టే వరకు పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఫీవర్ సర్వేలు చెబుతున్న విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయని ప్రతి నలుగురిలో ఒకరు బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో టెస్టింగ్ కిట్స్ అందుబాటులో వుంచి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు, ఒక్కరోజులోనే 14 వేలకు పైగా కేసులు వచ్చాయని కరోనా కేసులు పెరిగినపుడు విద్యా సంస్థలను మూసివేయడం గురించి చూద్దామని చెప్పిన విద్యా శాఖ మంత్రికి కేసుల పెరుగుదల కనిపించడం లేదా అని ప్రశ్నించారు,

## అల్ట్రాటెక్ వారి సౌజన్యంతో వాటర్ ప్లాంట్ భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలోని 8వ వార్డ్ తొర్రగుంటపాలెంలో వార్డ్ పర్య టనలో భాగంగా అక్కడి స్థానికులు మంచినీటి స మస్య గురించి యువనాయకులు 8వ వార్డ్ కౌన్సిలర్ సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుదృష్టికి తీసు కురాగా సమస్యను వెనువెంటనే పరిష్కరిస్తానని మా టఇచ్చి అల్ట్రాటెక్ వారితో మాట్లాడి ఇనాడు అల్ట్రా టెక్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నా మినరల్ వాటర్ ప్లాంట్ స్థాపనకు భూమిపూజకార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ సభ్యులు.సామినేని ఉదయభాను మరియు ము న్సి పల్ చెర్మెన్ రంగాపురం రాఘవేంద్ర గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రగుంటపా లెం లో ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారానికై ఆ ల్ట్రాటెక్ వారి సౌజన్యంతో 5 లక్షల రూపాయల వ్య యంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరుగుతుంది అని ఈ వాటర్ ప్లాంట్ మెయింటినెన్స్ కొరకు కేవలం 3 రూపాయలకె మంచినీరు లభిస్తుంది అని తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో పట్టణ అభివృద్ధి లో భాగంగా తొర్రగుంటపాలెం కూడా అభి వృద్ధి చెయ్యటం జరిగుంది అని తొర్రగుంటపాలెం ప్ర జలు ఎవరైనా కూరగాయలు అమ్ముకునే వారు ఉంటే చెరువు బజార్ సమీపంలో ఏర్పాటు చేసిన 2వ రైతు బజార్ లో అమ్ముకునే అందుకు ముందుగా మున్సి పల్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అ లాగే తొర్రగుంటపాలెం లో ఇళ్ల నిర్మాణం చేసుకునే వారు ఉంటే రోడ్లకు ఇబ్బందులు లేకుండా నిర్మించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెడిసిసి బ్యాంక్ చెర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ క మిషనర్ సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ వైస్ చెర్మెన్ తుమ్మల ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షులు చిలుకు రి శ్రీను,పాటిసాంబబాలస్వామి,కౌన్సిలర్ సాధుపాటి రాజు,కటగాని నరసింహారావు,యూత్ ప్రెసిడెంట్ జు బేర్,గింజుపల్లి శ్రీను,సామినేని రవి,పసుపులేటి రాం బాబు,దువ్వాల రామకృష్ణ,పుసాల పుల్లారావు ,శ్రీకాం త్,శివ,తొర్రగుంటపాలెం నాయకులు కార్యకర్తలు త దితరులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర 17వ వర్ధంతికి ఘన నివాళులు అర్పించిన: టిడిపి నేతలు




చిలకలూరిపేట:(ప్రజాపాలన)టిడిపి నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 17వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరిటాల రవీంద్ర చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు, కార్యకర్తలకు, జంగా వినాయకరావు వారి సతిమణి జంగా సుజాత (38వ వార్డు కౌన్సిలర్) ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ, పరిటాల రవీంద్ర అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు... ఏ అండా లేని సామాన్యుడికి ఒక భరోసా అన్నట్టు జీవించారు. జీవితమంతా ఫ్యాక్షన్ మీద రాజీ లేని పోరు సాగించిన చరితార్థుడు మరియు పీడిత వర్గాల గుండెచప్పుడు దివంగత పరిటాల రవీంద్ర గారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీలో ఓ కుటుంబ సభ్యుడిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## బాలికలు క్రమశిక్షణతో ఉన్నతస్థానాలను అధిరోహించాలి:మున్సిపల్ కమీషనర్



చిలకలూరిపేట (ప్రజాపాలన) పట్టణంలోని సుగాలికాలనీ ఉన్నత పాఠశాల నందు ''జాతీయ బాలికాదినోత్సవం''నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ బాలికలు చదువుకోవడం వల్ల ఆకుటుంబం మొత్తం అక్షరాశ్యత పెంపోంది అందరూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు. అన్ని రంగాలలో బాలికలు బాగా రాణిస్తున్నారని మీరు చైతన్యవంతులై బాల్య వివాహాలను నిరోధించడంలో ప్రముఖ పాత్ర వహించాలన్నారు. మీకోసం ఉన్నత పాఠశాలను ఈప్రాంతంలో ప్రారంభించామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యస్.శ్రావణి, ప్రాధమికపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు .యస్ కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు కె.అరుణ, పి.శోభారాణి,బి.రమాదేవి.లక్ష్మీనాగమణి,అంగన్ వాడీ ఉపాధ్యాయులు పాల్గొని బాలికల విద్య ఆవశ్యకత,సమాజంలో గుర్తింపు,ఉన్నత స్థాయి పొందడం మంచి సమాజాన్ని నిర్మించడంలోప్రముఖమహిళల భాగస్వామ్యం గురించి వివరించారు. విద్య,ఉద్యోగాలలోనేకాకుండా అన్ని రంగాలలో తమ మేధస్సుతో రాణిస్తున్నారన్నారు. ధైర్యానికి,తెగింపుకు ప్రతీకగా ఉన్నారన్నారు. మున్సిపల్ ప్రాధమిక పాఠశాల సూపర్ వైజర్ పోటు.శ్రీనివాసరావుపాల్గొన్నారు.

## ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినోత్సవ వేడుకలు



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :బాపట్ల లియాఫీ 1964 ఏజెంట్ ఫెడరేషన్ ఏజెంట్ వృత్తిపరిరక్షణ దినోత్సవ సందర్భముగా రోటరీ కళ్యాణ మండపము నందు సమావేశం జరిగినది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినోత్సవ వేడుకలు జరుపుకునే కార్యక్రమం ఈ వేడుకలలో ముఖ్యమైన అంశాలు మొదటి సీనియర్ ఏజెంట్ సన్మానించడం ప్రజలకు జీవిత భీమా గురించి సరిపడినంత ఇన్సూరెన్స్ లేకపోతే నీ కుటుంబానికి ఆదరణ ఉండదని నీవు ఉండగానే సరిపోయినంత ఇన్సూరెన్స్ చేసి ఉండాలి ఏజెంట్లు సరిపడినంత ఇన్సూరెన్స్ ప్రజలకు కల్పించాలి అని డాక్టర్ల రామ్మోహన్ రావు తెలియపరిచారు అదేవిధంగా ఏజెంటు పాత్ర ప్రజల అందరికీ అవగాహన చేసే బాధ్యత ఏజెంట్ మిత్రులకు తెలియపరిచారు ప్రజలకు ముఖ్యమైన అవగాహనని పూర్తి బాధ్యత వహించవలసినది ఏజెంట్ అని అన్నారుఈ సమావేశమునకు యస్ బి యం యన్ జనార్ధన్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సూర్యనారాయణ డెవలప్మెంట్ ఆఫీసర్ బి వి యస్ ఆర్ ఏ శాస్త్రి ఏజెంట్ మిత్రులు ప్రెసిడెంట్ బొమ్మలు సాంబయ్య సెక్రటరీ వీ రాజేష్ ట్రెజరర్ నక్కల శ్రీనివాస్ ముఖ్య అతిథి డాక్టర్ చల్లా రామ్ మోహన్ రావు మరో ఆత్మీయ అతిథి పీ శివన్నారాయణ మరియు ఏజెంట్ మిత్రులు అందరూ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ మెమెంటో అందుకున్న పూసపాటి బాలాజి




చిలకలూరిపేట :(ప్రజా పాలన) స్థానిక నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యములో భాస్కర్ సెంటర్ లో ఉన్న విగ్రహం వద్ద సుభాష్ చంద్ర బోస్ 125 వ జయంతి సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదివారం పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొని ఆయన విగ్రహంకు పూలమాల వేసి,పూలతో వందన సమర్పించారు. యువజన సంఘ సభ్యులు లక్ష్మణ్ కొంతమంది సేవ కార్యక్రమలు నిరవహిస్తున్నవారిని, పట్టణ ప్రముఖులకు మెమోంటోలు అందజేశారు. జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి కి సేవ కార్యక్రమలు నిరవహిస్తున్న అందుకు, పట్టణ బీజేపీ ఇన్ చార్జి తాడిపత్రి జయ జయ రామిరెడ్డి తదితర పట్టణ ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. బాలాజి మాట్లాడుతూ స్వతంత్ర సమర ఎవరు సేనాని, బ్రిటిష్ వారి గుండెల పై తూటా ఎక్కుపెట్టి భారతీయుల , వీరత్వాన్ని, సాహస,పరాక్రమాలను, తెల్లదొరలకు తెలియచేసి,స్వతంత్ర సమరం లో ప్రత్యేక పాత్ర పోషించి దేశ భక్తిని చాటిన మహానియుడని,అటువంటి వారి త్యాగ పలమే ఈ రోజు మనము దేశం లో సురక్షితముగ ఉంటున్నామని,అటువంటి మహాత్ములను స్మరించి వారు చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గో నారు.

## సమస్యల పరిష్కార వేదిక డయల్ యువర్ ఎమ్మెల్యే



నరసాపురం, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం చక్కని వేదికని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు సెల్ ఫోన్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈడయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కొనసాగుతుందని ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందజేసే విషయంలో జాప్యం జరక్కుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీచేశారు. నియోజకవర్గంలో త్రాగునీరు, రహదారులు, విద్యుత్ సమస్యలు తదితర అంశాలపై ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నామని, త్వరితగతిన పనులు పూర్తిచేసుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని శాసనసభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, పార్టీ నాయకులు దొంగ మురళీకృష్ణ, మెర్లిన్ వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు షేక్ యాసీన్





పొన్నూరు జనవరి24 (ప్రజా పాలన ప్రతినిధి) : పట్టణంలోని ఆదివారం సాయంత్రం సజ్జ ఫంక్షన్ హాల్లో ఆంధ్ర ప్రదేశ్ షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ యాసీన్ ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి తదితర వైసిపి నాయకులు పాల్గొని యాసీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ సామాన్యుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకుని సుదీర్ఘకాలం అంజుమన్ కమిటీ అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ షేక్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎదిగిన షేక్ యాసిన్ చిరస్మరణీయుడని కొనియాడారు. షాదీ ఖానా కు ఆయన పేరును పెట్టడంతోపాటు పట్టణంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు తమ వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ పొన్నూరు ప్రాంతంలో గెలుపుకు ఎంతో కృషి చేశారని ఆయన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ సుపరిచితుడు అయిన యాసీన్ లేకపోవటం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్. రూత్ రాణి ,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పాడి రైతుల దేవుడు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి



పొన్నూరు జనవరి24 (ప్రజా పాలన ప్రతినిధి) : పట్టణంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రెవెన్యూ శాఖ మంత్రి, సంగం డైరీ మాజీ చైర్మన్ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 28వ వర్ధంతి వేడుకలు జరిగాయి. పట్టణంలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సంగం డైరీ తోపాటు సహకార రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావటం వీరయ్య చౌదరి కృషే నని పేర్కొన్నారు. నిరంతరం రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. తండ్రి వీరయ్య చౌదరి ఆదర్శంగా తీసుకొని సంగం డైరీని దశదిశలా వ్యక్తి వ్యాప్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రైతుల కు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పొన్నూరు పట్టణంలో వీరయ్య చౌదరి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తేదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హెదాలో పక్కనే కూర్చో బెట్టుకుని భోజనం పెట్టిన వైఎస్సార్ ను ఎలా మర్చిపోగలం

### ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న తనను ఆదరించారు

### వైఎస్సార్ బిడ్డకు అన్యాయం చేస్తుంటే చలించిపోయా

### ఏడాదిన్నర ఉండగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశా

### చంచల్ గూడ జైల్లో బంధించిన జగన్మోహనరెడ్డిని కలిశా

### కుటుంబ సభ్యుడిలా జగన్ నన్ను అక్కున చేర్చుకున్నారు

### నన్ను ఎవరెన్ని తిట్టారు, ఏమి రాశారనేది అనవసరం

### జగన్ క్యారెక్టర్ ను దెబ్బతీస్తే వదిలే ప్రసక్తి ఉండదు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



అమరావతి, జనవరి 24: ముఖ్యమంత్రి హెరీదాలో 2005 లో రాజీవ్ నగర బాటకు వచ్చిన దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి తనను పక్కనే కూర్చోబెట్టుకుని భోజనం పెట్టారని, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న తనను ఎంతగానో ఆదరించారని, అలాంటి వైఎస్సార్ ను ఎలా మర్చిపోతానని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. ప్రముఖ మీడియా ఛానల్స్ లో మంత్రి కొడాలి నాని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. 2004 లో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండగా వైఎస్సార్ ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పారు. 2005 లో రాజీవ్ నగర బాటలో భాగంగా గుడివాడ వచ్చారని, కృష్ణాజిల్లాలో టీడీపీ అధ్యక్షుడిగా దేవినేని ఉమా వైఎస్సార్ కార్యక్రమానికి వెళ్ళవద్దని చెప్పాడన్నారు. పెండింగ్ సమస్యలను ప్రస్తావించేందుకు వెళ్తానని చెప్పడంతో చంద్రబాబుతో ఫోన్ చేయించాడన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తానని చంద్రబాబు చెప్పినా రాజీవ్ నగర బాటకు వెళ్ళానన్నారు. ఇళ్ళపట్టాలు, మంచినీటి సమస్య, కాలనీల్లో రోడ్ల నిర్మాణం వంటి వాటిని మంజూరు చేయాలని గుడివాడ జడ్పీ అతిథి గృహంలో వినతి పత్రాన్ని అందించానన్నారు. వెళ్ళిపోతున్న తనను పక్కన కూర్చోబెట్టుకుని భోజనం పెట్టారన్నారు. 2007 లో పేదప్రజలకు 10 వేల ఇళ్ళపట్టాలు ఇవ్వాలని కోరుతూ గుడివాడ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశానన్నారు. ప్రతిపక్ష శాసనసభ్యుడిగా అపాయింట్మెంట్ అడిగిన వెంటనే ఇచ్చిన దేవుడు వైఎస్సార్ అని అన్నారు. 2008 లో 77 ఎకరాల భూమిని సేకరించి పేదలకు ఇళ్ళపట్టాలుగా కేటాయించారన్నారు. అటువంటి రాజశేఖరరెడ్డిని ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అయినా ప్రతిపక్ష ఎమ్మెల్యే వస్తే, చంద్రబాబు పుట్టినరోజు నాడు అపాయింట్మెంట్ ఇచ్చే పరిస్థితి ఉండదన్నారు. అటువంటి వైఎస్సార్ మరణం తర్వాత ఎటువంటి సంబంధం లేని జగన్మోహనరెడ్డిని జైల్లో బంధించారన్నారు. ఆ సమయంలో చంద్రబాబును దగ్గరగా చూశానని, కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై అక్రమ కేసులు బనాయించారన్నారు. నన్ను అంతగా ఆదరించిన వైస్సార్ బిడ్డను అన్యాయం చేస్తున్నారని చలించి ఎమ్మెల్యేగా రాజీనామా చేసి జగన్మోహనరెడ్డికి మద్దతు ఇచ్చానన్నారు. ఆనాటి నుండి నేటి వరకు తనను కుటుంబ సభ్యుడిలా జగన్మోహనరెడ్డి అక్కున చేర్చుకున్నారు. నన్ను ఎవరేమి తిట్టారన్నది అనవసరమని, నాపై ఏమి రాశారన్నది కూడా అవసరం లేదన్నారు. సీఎం జగన్మోహనరెడ్డిపై ఈగ వాలితే రామోజీరావు, రాధాకృష్ణ, బీఆర్ నాయుడు, చంద్రబాబు వంటి 420 గాళ్ళలో ఎవరినీ వదిలే ప్రసక్తి లేదన్నారు. జగన్మోహనరెడ్డి వ్యక్తిత్వాన్ని దగ్గర నుండి చూశానని చెప్పారు. నాకు ఏ పదవులూ అవసరం లేదని, మంత్రి పదవి కూడా ఈక ముక్కతో సమానమని, జగన్మోహనరెడ్డి తనకు ముఖ్యమని అన్నారు. 420 గాళ్ళ ఆటలు ఈ రాష్ట్రంలో సాగకూడదని, జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని చచ్చే వరకు వీళ్ళందరితో యుద్ధం చేస్తూనే ఉంటానన్నారు. నన్నెవరైనా ఇష్టానుసారంగా మాట్లాడితే వీళ్ళలా తిట్టించనని, తానే నేరుగా మాట్లాడతానని చెప్పారు. కులం కోసం 420 గాళ్ళతో ఉండాలా, రాష్ట్రానికి మేలు చేసిన, చేస్తున్న వైఎస్సార్, జగన్మోహనరెడ్డి కుటుంబంతో ఉండాలా అనే దానిలో నాకున్న ఏకైక ఆప్షన్ జగన్ తో కలిసి పనిచేయడమేనని అన్నారు. జగన్మోహనరెడ్డి ఫ్లోర్ లీడర్ గా ఉండగా ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ఏడాదిన్నర పాటు ఖాళీగా ఉన్నానన్నారు. తన రాజకీయ జీవితం నాశనం అయిపోయినా జగన్మోహనరెడ్డితో ఉండాలని నిర్ణయించుకుని చంచల్ గూడ జైలుకు వెళ్ళి ఆయనను కలిశానన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అవుతారని, తనకు మంత్రి పదవి ఇస్తారని కలలో కూడా అనుకోలేదన్నారు. ఏది ఏమైనా జగన్మోహనరెడ్డి కుటుంబానికి అండగా ఉండాలని ఆయన దగ్గరకు వెళ్ళానన్నారు. నేను చచ్చే వరకు పార్టీ మారేది లేదని, రాజకీయాల్లో ఉన్నంత వరకు తాను, తన పిల్లలు కూడా జగన్మోహనరెడ్డి విధేయులుగానే ఉంటామన్నారు. అన్నం పెట్టిన చేతులను నరికినట్టుగా ఎన్టీఆర్ మరణానికి కారణమైన వ్యక్తులు చేసే లుచ్చా పనులు మాత్రం చేయనన్నారు. వైఎస్సార్ కు పదింతలు జగన్మోహనరెడ్డి అని, గత పదేళ్ళలో జగన్ నోటి వెంట ఒక్క బూతు మాట కూడా వినలేదన్నారు. వాడు, వీడు అనే పదాలను కూడా వాడరని, నేను మాట్లాడేవి విమర్శలని మంత్రి కొడాలి నాని మరోసారి స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాపాలన - టు టౌన్ సిఐ ఎం.విజయ్‌కుమార్




చీరాల(ఒంగోలు) : ప్రజాసమస్యల పరిష్కారానికి, నిర్భయంగా, నీతి, నిజాయితీగా, ప్రజాపాలన జాతీయ దినపత్రిక చేస్తున్న కృషి అభినం దనీయమని, చీరాల టూ టౌన్ సీఐ ఎం.విజయ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన జాతీయ దినపత్రిక నూతనసంవత్సర క్యాలెండర్ను సిఐ విజయ్‌కుమార్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ఎంతో సాహసోపేతంగా ఒక విషయాన్ని నిశితంగా పరిశీలించి, న్యాయాన్ని వెలికి తీసేందుకు, నిజాయితీగా కృషి చేయడంలో, ప్రజాపాలన పత్రిక సిబ్బంది పనితీరు ప్రశంసనీయమన్నారు. ఇలాగే ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ, అందరికీ సమన్యాయం జరిగేలా, నిష్పక్షపాతంగా వార్తలు రాసి, ఇంకా మరింత మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ.దశరథరామయ్య, సుబ్బారావు, పాత్రికేయ ఫోటోగ్రాఫర్ కె.ఎస్.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ పట్టణంలోనే కేసినో జరిగిందని మాట మార్చుతున్నారు

### అప్పుడు కే కన్వెన్షన్లోనే జరిగిందన్నారు

### నిన్నటికి కళ్యాణ మండపం సమీపానికొచ్చారు

### మీడియా ముసుగులో మూడు ఛానల్స్ దుష్ప్రచారం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



అమరావతి, జనవరి 24: గుడివాడ లో కేసినో వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగలేదని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) మరోమారు స్పష్టం చేశారు. కేసినో జరిగిందని ఆరోపించే టీడీపీ నేతలు మొదట కే కన్వెన్షన్లో జరిగిందని చెప్పుకొచ్చారని, నిన్నటికి కళ్యాణ మండపం సమీపాన నిర్వహించినట్టుగా తేల్చారని, ఇప్పుడు గుడివాడ పట్టణంలో కేసినో జరిగిందని మాట మార్చుతున్నారని మంత్రి కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రముఖ మీడియా ఛానల్స్ తో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ చంద్రబాబు, ఏబీఎన్ రాధాకృష్ణ, రామోజీరావు, బీఆర్ నాయుడులు ఒకటేనని, వీరిని విడదీసి చూడలేమన్నారు. చంద్రబాబుకు ముగ్గురు టీవీ ఛానల్స్ అధినేతలు డైరెక్షన్ ఇచ్చి టీడీపీని నడుపుతుంటారన్నారు. ఏమీలేని దాన్ని ఏదో జరిగినట్టుగా రెండు రోజులు వార్తలను ప్రసారం చేస్తారని, వెంటనే చంద్రబాబుతో నిజ నిర్ధారణ కమిటీ వేయిస్తారన్నారు. ఆ తర్వాత ఎవరిని ఎక్కడికి పంపాలి, ఎవరు తన్నులు తినాలో రాధాకృష్ణ, రామోజీరావు, బీఆర్ నాయుడులు డిసైడ్ చేస్తారన్నారు. టీడీపీలో మేనేజర్ లా చంద్రబాబు వాటిని అమలు చేస్తాడన్నారు. జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దించి చంద్రబాబును ఎక్కించి ఆయనను తడికెలా అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్నారన్నారు. మీడియాను అడ్డం పెట్టుకుని ప్రతిరోజూ పనికిరాని వాళ్ళతో డిబేట్లను పెట్టించి జగన్ పై ఏడవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వాల దగ్గర నుండి ఇప్పటి వరకు సంక్రాంతి సంబరాల పేరుతో రాష్ట్రమంతా మూడు రోజుల పాటు కోడి పందాలు, జల్లికట్టు వంటివి జరుగుతూ వస్తున్నాయన్నారు. ఈసారి తనను లక్ష్యంగా చేసుకుని కేసినో జరిగినట్టుగా చిత్రీకరిస్తున్నారని, కే కన్వెన్షన్లో జరిగినట్టు చంద్రబాబు నిరూపిస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని సవాల్ చేశానన్నారు. ఖాళీ ప్రదేశంలో సెట్టింగ్లు వేసినట్టుగా ఉన్న వీడియోలను చూపించి విమర్శలు చేసేవారు కే కన్వెన్షన్ ఎలా ఉంటుందో చూశారా అని ప్రశ్నించారు. ఎక్కడో జరిగిన ఫొటోలు, వీడియోలను తీసుకువచ్చి మిక్సింగ్ చేయడం, అల్లరి చేయడం 420 గాళ్ళకు అలవాటుగా మారిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుండి తనపై మూడు ఛానల్స్ మీడియా ముసుగులో దుష్ప్రచారం చేస్తూనే ఉన్నాయన్నారు. భారత సంస్కృతికి కేసినో విరుద్ధమని చెప్పే సోము వీర్రాజు గోవా ఏ దేశంలో ఉంది, అక్కడ ఏ పార్టీ పాలన సాగుతుందో చెప్పాలన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖను సోము వీర్రాజు టీడీపీకి అద్దెకిచ్చారని, జనసేన చంద్రబాబు కోసమే పుట్టిందని, ఆయన కోసమే పనిచేస్తోందన్నారు. టీవీ 5, ఈటీవీ, ఏబీఎన్, చంద్రబాబు ఒకటే బ్యాచ్ అని అన్నారు. ఎవరు ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ముందూ, వెనుక ఎవరు మాట్లాడాలనే దానిపై స్క్రిప్ట్, డైరెక్షన్ ఒక పద్ధతి ప్రకారం నడుస్తాయన్నారు. డబ్బా ఛానల్స్ లో వచ్చిన తర్వాత చంద్రబాబు , ఆ తర్వాత సోము వీర్రాజు, పవన్ కళ్యాణ్ లు మాట్లాడుతుంటారని, ఇవన్నీ రాష్ట్ర ప్రజలకు అర్థం కావని అనుకుంటుంటారన్నారు. ఇటువంటి నాటకాలను ప్రజలు చూశారు కాబట్టే ఒంటరిగా పోటీ చేసిన జగన్మోహనరెడ్డికి 151 సీట్లు కట్టబెట్టారని, 420 గాళ్ళకు మూతిపగిలే సమాధానం చెప్పారని మంత్రి కొడాలి నాని ఎద్దేవా చేశారు.

## అతి తక్కువకాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన ప్రజాపాలన - మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు



చీరాల(ఒంగోలు) : విశ్లేషణాత్మక కథనాలతో, అతి తక్కువ కాలంలోనే, అత్యధిక ప్రజాదరణ పొందిన దినపత్రిక, ప్రజాపాలన జాతీయ దిన పత్రిక అని,చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సాయిప్యాలెస్ రోడ్‌లోని, ఉమామహేశ్వర నర్సింగ్‌హోమ్ ఆవరణలో, ప్రజాపాలన జాతీయ దినపత్రిక నూతనసంవత్సర క్యాలెండర్‌ను, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఉమామహేశ్వరరావుతో కలిసి, మున్సిపల్ చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, డాక్టర్ ఉమామహేశ్వరరావులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, ప్రజాపాలన దినపత్రిక చూపుతున్న చొరవ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాపాలన జాతీయ దినపత్రిక యాజ మాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# Jaibheem

**బహుజనులకు ఆహ్వానం**

బహుజన రాజ్యాధికారం ఏర్పాటు చేయడం కొరకు అసెంబ్లీ ,మండల కమిటీలు ఏర్పాటు చేస్తుంది .

Sivabhagyarao bahujan IRS vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
Jaipuley JaiBahujan Jai Bharat


# జై భీం


పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితిఈ దిగువ తెలిపిన అనుబంధ సంఘాలను ఏర్పాటు చేస్తుంది.

1 అభ్యుదయవాదులు సంఘం
2స్త్రీల సంఘం
3యువజన సంఘం
4 రిటైర్డ్ ఉద్యోగుల సంఘం
5 ఎన్జీవోల సంఘం
6కార్మికుల సంఘం
7 డాక్టర్ సంఘం
8 లాయర్ల సంఘం
9 ఇంజనీర్ సంఘం
10.ఉద్యోగస్తుల సంఘం
11.రిటైర్డ్ టీచర్ సంఘం
12.ఆటో రిక్షా సంఘం సంఘం
13 లారీల సంఘం
14 కార్ల సంఘం
15భవన కార్మిక సంఘం
16 పూలే యువజన సంఘాలు
17 అంబేద్కర్ యువజన సంఘాలు
18 సావిత్రిబాయి సంఘాలు
19 బాడీ డోనర్స్ ఆర్గనైజేషన్స్
20 ఆర్టి ఐ యాక్టివిటీస్ సంఘాలు
21 సాంస్కృతిక సంఘాలు
22 కవులు రచయితల సంఘాలు
23.హ్యూమన్ రైట్స్ సంఘాలు
24 వ్యాపారవేత్తల సంఘాలు
25.NRI sangalu
26 సోషల్ మీడియా విభాగం 27.వ్యవసాయ దారుల విభాగం
28.వ్యవసాయ కూలీల విభాగం 29.ట్రాన్స్ జెండర్ విభాగము
30 ఫిజికల్లీ చాలెన్జ్ విభాగాలు
31.ఎక్స్ సర్వీస్ మెన్ విభాగము 32.బ్లడ్ డోనర్స్ విభాగం
33.సంచార జీవుల విభాగం

ఇంకా కొన్ని అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయబడును.

**శివ భాగ్య రావు బహుజన**
**నేషనల్ కన్వీనర్**
**పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై బహుజన జై భారత్**

# మావోయిస్టు మృతి



ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్, నారాయణపూర్ జిల్లా......పోలీసులకు, నక్సలైట్ లకు మధ్య కాల్పులు....ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మృతి. చనిపోయిన మావోయిస్టు ఎవరనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఎన్‌కౌంటర్ తర్వాత ఆయుధాలు, రోజువారీ ఉపయోగించే వస్తువులు స్వాధీనం చేసుకున్నపోలీసులు. ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన జిల్లా పోలీసు సూపరింటెండెంట్.

## జన నాయక్ కర్పూర గఠాగూర్ కు ఘనంగా నివాళులు



గుంటూరు జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: బి.సి.నేత బీహార్ బి.సి తొలి ముఖ్య మంత్రి జయంతి సందర్భంగా నాయుబ్రహ్మణ ఉద్యోగుల సంఘం వారి ఆద్వర్యంలో గుంటూరు నందు ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి రమణయ్య మాట్లాడుతూ జననాయక్ కర్పూర ఠాగూర్ పేద నాయుబ్రహ్మణ కుంటుంబలో జన్మించారనీ,అంచలంచెలుగా ముఖ్య మంత్రి స్థాయుకు వెళ్ళారని ,వారిసేవలను గుర్తుచేసుకున్నారు.బి.సి ఎంప్లాయుష్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు మేకల సుబ్బారావు మాట్లాడుతూ శ్రీ కర్పూర ఠాగూర్ ఉత్తరాదిన లల్లుప్రసాద్, నితీష్ కుమార్, పాశ్వన్ కుమార్ లాంటి అనేక మంది నాయుకులు తయారు చేసి,మనకందించ్చారనీ గుర్తుచేసారు.ఈ సందర్భంగా నివాళులు అర్పించినవారిలోబిసి ఎంప్లాయుష్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి గుంటుపల్లి శివ పూర్ణయ్య,బోల్ తాతయ్యగారు,బి.సి నాయుకులు కట్టె బోయిన నర్ససింహారావు, నాయుబ్రహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవప్రసాద్,జిల్లా కార్యదర్శి సాయి గారు,రాష్ట్ర కార్యదర్శి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు..

# 317 జిఓ ను వెంటనే రద్దు చేయాలి

**రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్**




మంచిర్యాల టౌన్, జనవరి24, ప్రజాపాలన: 317 జిఓ ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయుల విభజన కోసం విడుదల చేసిన 317 జిఓ ను వెంటనే రద్దు చేసి స్థానికతను కూడా పరిగణలోకి తీసుకొని అందరు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చెపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులు ఎన్ని ఆందోళన కార్యక్రమాలు చేసిన కూడా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో అనేక తప్పులు దొర్లినప్పటికీ వాటిని పరిష్కరించకుండా నే ఆదరాబాదరాగా ముగించడం బాధా కరమని అన్నారు.దింతో రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది కి పైగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదురవ్వ డం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం పంతాలకు పోకుండా ఇకనైనా ఉపాధ్యా య సంఘాలతో మేధావులతో చర్చలు జరిపి అవసరమైతే సూపర్ న్యూమరీ పోస్టులు ఏర్పాటు చేసి అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈనెల 26వ తేదీ నుండి వచ్చే నెల 12వ తేదీ వరకు అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతు న్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బాధిత ఉపాధ్యాయులు దూడ రాజ నర్సు, బాబు, సత్యనారా యణ, నాగేష్ ,తిరుపతి , శారద , విజయలక్ష్మి , సుధీర రాణి, అశోక్ ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరం లాంటిది: మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి, జనవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) :కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కార్మికశాఖ మంత్రి వర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లతో కలిసి లబ్ది దారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ డివిజన్లోని లబ్ధిదారునికి మంత్రి, మేయర్ చేతుల మీదుగా షాదీ ముబారక్ చెక్కును అందజేశారు.

## మున్నూరు కాపు సంఘం నాయకులు పరామర్శ



మధిర జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మున్నూరు కాపు సంఘం నాయకులు కుటుంబం కలిసి ప్రముఖ వ్యాపారవేత్త వెంకటేశ్వరరావు మనోధైర్యం చెప్పి జనం లో వుండే వ్యక్తి ప్రముఖ వ్యాపారవేత్త తిరువేద్దుల వెంకటేశ్వరావు కాళ్ళు జారీ కింద పడ్డారు కాళ్ళు విరిగినది పరామశిచడానికిఆయనకు అండగా కాపు సంఘం నాయకులు ఉంటారని వారి కుటుంబానికి మరో మనోధైర్యం చెప్పారు మధిర మున్నూరుకాపు మండల అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ,మండడప వెంకట నారాయణ,పసపులేటి నాగేంద్ర శ్రీనివాస్, చెల్లమల్లా శ్రీనివాసరావు, దేవిశెట్టి కృష్ణ, అన్నెం గోపాల్రావు, రామకృష్ణ, దనిశెట్టి భాస్కరావు, శంకరశెట్టి వెంకటేశ్వర్లు, కల్యాణపు నాగరాజు ఇతరులు పాలుగొన్నరు

## మధిర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు



మధిర జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధినిత్యం జనంలో ఉంటూ జనం కోసం పని చేస్తూ అలుపెరుగని సైన్యంలా ముందుకు పోతున్న యఫ్. ఎక్బ్ కమిటీ చైర్మన్ మా అన్న శ్రీ వద్దిరాజు. రవిచంద్ర గాయత్రి రవి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.తెలిపినవారు ప్రజల మనిషి సేవ నాయకుడు మున్నూరు కాపు బిడ్డ పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా మంత్రి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అన్ని నియోజకవర్గ పరిధిలో మున్నూరు కాపు సభ్యులు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు మున్నూరు కాపు నియోజకవర్గ ఇంచార్జ్అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ నియోజకవర్గంలో , మున్నూరు కాపు సభ్యులు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలుభారీగా తరలి వెళ్లారు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నీలం వెంకీటేశ్వరావు, కాపు నాయకుడు పసపులేటి నాగేంద్ర శ్రీనివాస్ రావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు కామిశెట్టి శ్రీనివాసరావు, సూరంశెట్టి భాస్కరావు, మలేల లక్ష్మనరావు, బోనకల్ మండల అధ్యక్షుడు సాధం కొండలు, ముదికొండ మండల్ అధ్యక్షుడు కనపర్తి శ్రీనివాసరావు, చింతకాని మండల అధ్యక్షుడు తిరుపతి అంజయ్య, కుడవటిగంటి మురళి, మరియు ఇతర మున్నూరు కాపు సభ్యులు శుభాకాంక్షలు తెలియచేసారు.

## నారాయణ్ ఖేడ్ లో యన్.ఆర్.ఇ.జి.యస్. సిమెంట్ రోడ్లకు 7 కోట్లు మంజూరు



హైదరాబాద్ 24 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 7 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్ల పనులు మంజూరైనట్లు స్థానిక శాసనసభ్యులు యం.భూపాల్ రెడ్డి ప్రకటించారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్డు పనులు 2019-20 సంవత్సరం లో మంజూరీ చేసినారు. 2020 మార్చి నెల వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 2020 లో కరోనా మహమ్మారి కారణంగా కొన్ని పనులను ప్రారంభించలేక పోయారు. మారుమూల గ్రామాల్లో పక్కా రోడ్లను తయారు చేయాలనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరం లో సిమెంట్ రోడ్ల ను మంజూరు చేసినది. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ 6 మండలాల పరిధిలోని గ్రామాల్లో 132 సిమెంట్ రోడ్ల పనులకు గాను 7 కోట్ల రూపాయలు 2021-22 సంవత్సరానికి గాను మంజూరు చేసినట్లు శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రకటించారు.

1.కల్హేర్ మండల పరిధిలో 22 సిమెంట్ రోడ్ల పనులకు గాను 125 లక్షలు.
2.కంగ్టీ మండల పరిధిలో 22 సిమెంట్ రోడ్ల పనులకు గాను 115 లక్షలు.
3.సిర్గాపూర్ మండల పరిధిలో 19 సిమెంట్ రోడ్ల పనులకు గాను 110 లక్షలు.
4.మనూర్ మండల పరిధిలో 17 సిమెంట్ రోడ్ల పనులకు గాను 95 లక్షలు.
5.నాగల్ గిద్ద మండల పరిధిలో 24 సిమెంట్ రోడ్ల పనులకు గాను 125 లక్షలు.
6.నారాయణ్ ఖేడ్ మండల పరిధిలో 28 సిమెంట్ రోడ్ల పనులకు గాను 140 లక్షలు.

ఈవిధంగా నియోజకవర్గ పరిధిలో 132 సిమెంట్ రోడ్ల పనులకు గాను 7 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు స్థానిక శాసనసభ్యులు ప్రకటించారు. సిమెంట్ రోడ్ల పనులకు అంచనాలను వెంటనే తయారు చేసి పనులను ప్రారంభించ వలసినదిగా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 2019-20 సంవత్సరం లో పరిపాలన ఆమోదం పొందిన పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఈసందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద అధికంగా సిమెంట్ రోడ్ల పనులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసీఆర్, సహకరించిన మంత్రులు హరీష్ రావు మరియు ఎర్రబెల్లి దయాకర్ రావు లకు ఖేడ్ నియోజకవర్గ ప్రజల తరపున శాసనసభ్యులు మహారెడ్డి భుపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

# మీనవోలు సొసైటీ నందు 82 మంది రైతులకు రుణమాఫీ



ఎర్రుపాలెం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: టిఆర్ఎస్ ప్రభుత్వం 50,000 లోపు రైతులకు రుణమాఫీ ని ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా మీనవోలు సొసైటీ లో 82 మందికి రుణ మాఫీ వచ్చింది. సొసైటీ అధ్యక్షులు కుడుముల మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ రాంబాబు డైరెక్టర్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ కళాశాల యందు జాతీయ బాలిక దినోత్సవం



ఎర్రుపాలెం జనవరి 24 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని ఎర్రుపాలెం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ కళాశాల యందు జరిగిన జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి శ్రీమతి దేవరకొండ శిరీష పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి భారతావని భవిష్యత్తు వనిత లు అని అందుకని స్కూలు దశ నుండే పురుషాధిక్యత ఉన్న ఈ సమాజంలో జీవితాన్ని కొనసాగించాలంటే ధైర్యంగా బ్రతకడం నేర్చుకోవాలని , ఆ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ కళాశాల ఎస్ వో సరితా మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చిన్నారిని ఆదుకోండి



జన్నారం రూరల్ జనవరి 24 ప్రజాపాలన: మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన జాడి రాజన్న సునితా దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు, ఆ దపంతుల కుమారుడైన సాయివర్ధన్ (12) కొంతకాలంగా కిడ్నీ సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారాని తెలిపారు, ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ కుమారుడు వైద్యకోసం 12 లక్షలు వరకు ఖర్చువుంతుదని నిమ్స్ వైద్యులు తెలిపారు, నిరుపేద కుటుంబానికి చెందిన దంపతులు కష్టపడి సంపాదించిన సొమ్ము ఇరుగు పొరుగు కలపి 2 లక్షల వరకు ఖర్చు చేశామని తెలిపారు, కుమారుడు వైద్యకోసం 12 లక్షలు పెట్టే ఆర్థిక స్తోమత లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు, కుమారుడు కిడ్నీ సమస్య చికిత్సకు అవసరమైన సహాయం కోసం ఎదురు చేస్తున్నామని వారు తెలిపారు, దాతలు ముందుకు వచ్చి మానవత్వంతో వారికి తోచిన సహయం అందించాలని, మానవాతవాదులు సహయన్ని అందించి ఆదుకోవాలని అ నిరుపేద జాడి రాజన్న సెల్ నెం. 6300640865 దంపతులు కోరుతున్నారు.


## పకడ్బంధీగా జ్వరం సర్వేను చేపట్టాలి

**జడ్పిటిసి అరిగేల నాగేశ్వర్ రావు**



ఆసిఫాబాద్ , జనవరి 24 , ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న జ్వర సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాపు నగర్ లో డాక్టర్ సత్యనారాయణ తో కలిసి, వైద్య సిబ్బంది చేపడుతున్న జ్వర సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి, కోవిడ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి ఇంటికీ తిరుగుతూ సర్వే చేయాలని జ్వరం తో ఉన్న వారిని గుర్తించి వారికి కిట్లను అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించి, భౌతిక దూరాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము గౌడ్, కోట వెంకన్న, సుగుణాకర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీని కాపాడిన అంబులెన్స్ సిబ్బంది



మధిర జనవరి 24 ప్రజా పాలన ప్రతినిధిమధిర మండలం లోని సిరిపురం గ్రామంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీకి అత్యవసర సేవలు అందించడంతో పాటు కాన్పు చేసి తల్లి బిడ్డను క్షేమంగా కాపాడటం జరిగింది. ఈరోజు తెల్లవారుజామున సిరిపురం గ్రామానికి చెందిన మేడం ధనలక్ష్మి (20 )కీ పురిటి నొప్పులు రావడంతో గ్రామస్తులు 108 కి సమాచారం ఇవ్వడంతో మధిర నుండి 108 అంబులెన్స్ అక్కడకు వెళ్లి నొప్పులతో బాధపడుతున్న మహిళల ను అంబులెన్స్ లోకి తీసుకొని ఆమెను పరీక్షించగా రెండవ కాన్పు కావడంతో మధిర వెళుతుండగా మార్గమధ్యంలో మహిళకు నొప్పులు ఎక్కువ కావడంతో వంగవీడు స్టేజీ వద్ద అంబులెన్స్ ను ఆపి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గజ్జలకొండ శివ నాగేశ్వరరావు పైలెట్ రాజు ఆమెకు ప్రథమ చికిత్స అందించి సుఖప్రసవం చేయడం జరిగింది. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఆమెను మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

## వైరల్ అవుతున్న రకుల్ రిక్వెస్ట్



టాలీవుడ్ స్టార్ హీరోల్లో దాదాపు అందరితో స్క్రీన్ షేర్ చేసుకున్న ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు ప్రస్తుతం తెలుగు తో పాటు హిందీ తమిళంలో కూడా నటిస్తోంది. హిందీలో ఈమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా హిట్ కాకున్నా కూడా వరుసగా అక్కడ చిన్నా చితకా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఈఅమ్మడు తెలుగు లో పెద్ద సినిమాల్లో ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. ఈమె నటించిన సినిమాలు ఈ ఏడాదిలో విడుదల అయ్యేందుకు సిద్దంగా ఉన్నాయి. కాని కొత్తగా ఈ అమ్మడికి ఆఫర్లు మాత్రం చిక్కడం లేదు. గత ఏడాది చేతిలో పలు సినిమాలతో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు మాత్రం ఆఫర్లు లేక ఎదురు చూస్తున్నట్లుగా గత కొన్నాళ్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి.మీడియాలో వచ్చిన వార్తలు నిజమే అన్నట్లుగా తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఉన్నాయి. రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తనకు తెలుగు తో పాటు తమిళం మరియు హిందీలో మాట్లాడగలను.. పలు భాషల్లో నటించిన అనుభవం ఉంది. కనుక నాకు పాన్ ఇండియా సినిమాల్లో అవకాశాలు ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేసింది. హీరోయిన్స్ ఇలా అవకాశాలు ఇవ్వమంటూ విజ్ఞప్తి చేయడం కెరీర్ ఆరంభంలో చూస్తూ ఉంటాం. కాని రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్ ఆరంభించి దాదాపుగా పదేళ్లు కావస్తుంది. ఈ సమయంలో రకుల్ అవకాశాల కోసం ఇలా రిక్వెస్ట్ పెట్టుకోవడం ఏంటో అంటూ కొందరు ముక్కున వేలేసుకుంటున్నారు. అది కాకుండా రకుల్ ప్రీత్ సింగ్ తనకు పాన్ ఇండియా సినిమా ఛాన్స్ లు కావాలంటూ రిక్వెస్ట్ చేయడం విడ్డూరంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.రకుల్ ప్రీత్ సింగ్ ఒకానొక సమయంలో మహేష్ బాబు తో ఒక సినిమా లో అవకాశం దక్కించుకుని డేట్లు లేకపోవడంతో ఆ సినిమా నుండి తప్పుకుంది. తమిళంలో ఒక స్టార్ హీరోకు కూడా డేట్లు లేక పోవడంతో నో చెప్పింది. అంతటి స్టార్ డమ్ ను అనుభవించిన రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు ఇలాంటి రిక్వెస్ట్ చేయడం ఏంటి అంటూ సినీ వర్గాల వారు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. సినిమా ఇండస్ట్రీలో రిక్వెస్ట్ లతో అవకాశాలు దక్కడం అరుదుగా జరుగుతుంది. మేకర్స్ తమకు అవసరం ఉంటే తప్పకుండా తీసుకుంటారు. అంతే తప్ప ఇలాంటి రిక్వెస్ట్ లను కన్సిడర్ చేస్తారా అంటే డౌటే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొన్నటి వరకు ఆఫర్లు లేవంటూ మీడియాలో కథనాలు వస్తే వారిపై కోపగించుకున్న రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు తనకు అవకాశాలు ఇవ్వాలంటూ అడగడం చూస్తుంటే కాల చక్రం ఎంత స్పీడ్ గా తిరుగుతుంది కదా అనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రకుల్ లేడీ ఓరియంటెడ్ చిత్రాలతు చేస్తూ కెరీర్ ను మళ్లీ నిలుపుకునే ప్రయత్నం చేస్తే ఉత్తమం అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### రంగ రంగ వైభవంగా" ఫస్ట్ లుక్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు ఉప్పెన సినిమాతో సూపర్ హిట్ కొట్టిన పంజా వైష్ణవ్ తేజ్ తాజాగా రంగ రంగ వైభవంగా అనే ప్రేమకథతో రాబోతున్నాడు. ఆదిత్య వర్మ ఫేమ్ గిరీశయ్య దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ ఈరోజు విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరో నవ్వుతూ ఉండగా, అందాల నటి కేతికా శర్మ అయోమయంగా కనిపిస్తోంది. సంప్రదాయ వస్త్రధారణలో ఈ జంట చాలా అందంగా కనిపిస్తుంది. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.ఈ చిత్రంలో వైష్ణవ్ తేజ్ డాక్టర్ పాత్రలో నటిస్తున్నట్లు కూడా ధృవీకరించబడింది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## 'పుష్ప ది రూల్' పై ఆసక్తిని రెట్టింపు చేస్తున్న క్రేజీ గాసిప్..!



అల్లు అర్జున్ – డైరెక్టర్ సుకుమార్ కాంబోలో వచ్చిన హ్యాట్రిక్ మూవీ 'పుష్ప ది రైజ్' బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ గా నిలిచింది. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో రెండు భాగాలుగా ఈ సినిమా రానుందనే సంగతి తెలిసిందే. ఫస్ట్ పార్ట్ సక్సెస్ అవడంతో ఇప్పుడు రెండో భాగం "పుష్ప: ది రూల్" పై అంచనాలు రెట్టింపు అయ్యాయి.కూలీగా జీవితాన్ని ప్రారంభించిన పుష్పరాజ్.. స్మగ్లింగ్ సిండికేట్ ను శాసించే స్థాయికి ఎలా ఎదిగాడనేది 'పుష్ప: ది రైజ్' చిత్రంలో చూపించారు. సెకండ్ పార్ట్ లో శత్రువులను ఎదుర్కొని నేర సామ్రాజ్యాన్ని ఎలా పాలించడానేది ఆసక్తికరంగా చూపించబోతున్నారు. నిజానికి 'పుష్ప' చిత్రాన్ని రెండు భాగాలుగా చేస్తున్నారనగానే అందరూ 'బాహుబలి' 'కేజీయఫ్' లతో పోలికలు పెట్టారు. అయితే 'పుష్ప: ది రైజ్' ను బాహుబలి తరహా ట్విస్ట్ తో ముగించలేదు. 'కేజేయఫ్' మాదిరిగా రెండో భాగంలో హీరో ఏం చేయబోతున్నాడనే ఇంట్రెస్ట్ ని ప్రేక్షకుల్లో కలిగించే ఎండింగ్ ని ఎంచుకున్నారు.'పుష్ప-1' లో జాలి రెడ్డి – మంగళం శీను మరియ అతని భార్య దాక్షాయణి – భన్వర్ సింగ్ షెకావత్ వంటి విలన్ పాత్రలకు ముగింపు పలకలేదు. ఇవి రెండో భాగంలో పుష్పరాజ్ మీద ప్రతీకారం తీర్చుకోడాని ప్రయత్నాలు చేయనున్నాయి. దీనికి తోడు "పుష్ప: ది రూల్" చిత్రంలో ఓ ట్విస్ట్ ఉంటుందని ఇప్పుడు ఓ క్రేజీ గాసిప్ వైరల్ అవుతోంది.పుష్పరాజ్ పక్కనే ఉండే కేశవ అలియాస్ మొండేలు పాత్రకు మొదటి భాగంలో ప్రాధాన్యత ఇచ్చారు. సినిమా మొత్తం ఆ పాత్రతోనే నెరేట్ చేయబడుతుంది. అయితే పార్ట్-2 లో కేశవ స్నేహితుడు పుష్పరాజ్ కు వెన్నుపోటు పొడిచి.. పెద్ద తలనొప్పిగా మారతాడని స్టోరీపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందులో నిజమెంతో తెలియదు కానీ ఈ ట్విస్ట్ పార్ట్-2 లో ఆసక్తికరమైన అంశమనే అనుకోవాలి. మొదటి భాగంలో హీరోని ఎదురులేని మనిషిగా చూపించడంతో విలన్ పాత్రలు తెలిపోయాయనే కామెంట్స్ వచ్చాయి. కానీ ఇప్పుడు సెకండ్ పార్ట్ ఎలివేట్ అవ్వాలంటే పుష్పరాజ్ ను ఢీకొట్టే పాత్రలు కూడా బలంగా ఉండాల్సిన అవసరం ఉంది.సుకుమార్ సైతం మొదటి భాగంలో పాత్రలను మాత్రమే పరిచయం చేశామని.. 'పుష్ప' అసలు కథంతా సెకండ్ పార్ట్ లోనే ఉందని.. 'పుష్ప: ది రూల్' మాత్రం నెక్స్ట్ లెవల్ లో ఉంటుందని స్పష్టత ఇచ్చారు. హిందీలో అంచనాలను మించి విజయం సాధించడంతో బాలీవుడ్ మార్కెట్ ని దృష్టిలో పెట్టుకొని కథలో కొన్ని కీలక మార్పులు చేసారని టాక్.ముఖ్యగా 'పుష్ప 2' చిత్రంలో యాక్షన్ తో పాటుగా బలమైన ఎమోషన్స్ మీద సుకుమార్ ఫోకస్ పెడుతున్నారట. పుష్పరాజ్ కి తన తండ్రితో ఉండే అనుబంధాన్ని ఇందులో చూపించబోతున్నారట. అలానే 'ఊ అంటారా మావా' తరహాలోనే పుష్ప: ది రూల్ లో ఓ స్పెషల్ సాంగ్ ని ప్లాన్ చేస్తున్నారని టాక్. ఏదైతేనేం అల్లు అర్జున్ కు ఈ సినిమాతో వచ్చిన పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ని నిలబెట్టే విధంగా సుకుమార్ రెండో భాగాన్ని రెడీ చేయనున్నట్లు తెలుస్తోంది.

## పాన్ ఇండియా 'మేజర్' మళ్ళీ వాయిదా..!




ముంబై ఉగ్రవాద దాడులలో వీరమరణం పొందిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ స్ఫూర్తిదాయకమైన జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం "మేజర్". వర్సటైల్ యాక్టర్ అడివి శేష్ టైటిల్ రోల్ పోషించిన ఈ చిత్రానికి శశి కిరణ్ తిక్కా దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగుతో పాటుగా హిందీ మలయాళ భాషల్లో ఈ సినిమాని రూపొందిస్తున్నారు.ఇప్పటికే పలుమార్లు వాయిదా వేయబడిన "మేజర్" చిత్రాన్ని చివరగా 2022 ఫిబ్రవరి 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఇప్పుడు మహమ్మారి కారణంగా పాన్ ఇండియా మూవీ విడుదలని మరోసారి పోస్ట్ పోన్ వేస్తున్నట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కొత్త రిలీజ్ డేట్ పరిస్థితులను బట్టి వీలైనంత త్వరగా అనౌన్స్ చేయబడుతుందని పేర్కొన్నారు."దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రస్తుత పరిస్థితులు మరియు పరిమితుల దృష్ట్యా 'మేజర్' సినిమా విడుదల వాయిదా పడింది. 'మేజర్' అనేది భారతదేశం కోసం రూపొందించబడిన చలనచిత్రం. అందుకే దేశం అంతటా పరిస్థితి మెరుగుపడినప్పుడు మాత్రమే మేము దీన్ని విడుదల చేస్తాము. అప్పటి వరకు దయచేసి మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి.. సురక్షితంగా ఉండండి" అని 'మేజర్' టీమ్ ప్రకటనలో వెల్లడించారు.కాగా "మేజర్" చిత్రాన్ని మహేష్ బాబు %+వీదీ% ఎంటర్టైన్మెంట్ మరియు %ూంఆ% మూవీస్ సహకారంతో సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ బయోపిక్ కు హీరో అడవి శేష్ కథ – స్క్రీన్ ప్లే అందించడం విశేషం. అబ్బూరి రవి సంభాషణలు రాయగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం సమకూర్చారు. వంశీ పచ్చిపులుసు సినిమాటోగ్రఫీ నిర్వహించారు.ఇందులో అడివి శేష్ సరసన బాలీవుడ్ బ్యూటీ సయీ మంజ్రేకర్ నటించగా.. శోభితా ధూళిపాళ – ప్రకాష్ రాజ్ – రేవతి – మురళీ శర్మ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.

## బాలకృష్ణ రవితేజల మధ్య నిజంగానే గొడవ లేదండీ బాబూ!



'ఆహా'లో బాలకృష్ణ చేస్తున్న 'అన్ స్టాపబుల్' టాక్ షోకి స్క్రిప్ట్ పరంగా బీవీఎస్ రవి పార్టిసిపేషన్ ఉంది. ఇంతవరకూ జరుగుతూ వచ్చిన ఈ షోకి సంబంధించిన అన్ని ఎపిసోడ్స్ పై ఆయనకి పూర్తి క్లారిటీ ఉంది. అలాగే అక్కడ స్టేజ్ పై జరుగుతూ వచ్చిన అన్ని విషయాలను ప్రత్యక్షంగా చూస్తూ వచ్చినవాడాయన. ఇటీవల 'అన్ స్టాపబుల్' షోకి రవితేజ వచ్చిన సంగతి తెలిసిందే. బాలకృష్ణకి .. రవితేజకి మధ్య ఒక కథానాయిక కారణంగా గొడవ జరిగిందనీ అందువలన ఇద్దరి మధ్య మాటలు లేవనే ప్రచారం కొంతకాలం క్రితం జరిగింది. అదంతా పుకారు మాత్రమేనంటూ ఈ వేదిక ద్వారా ఇద్దరూ క్లారిటీ ఇచ్చారు.తాజా ఇంటర్వ్యూలో బీవీఎస్ రవి పాల్గొనగా బాలకృష్ణ – రవితేజ ఇచ్చిన క్లారిటీ తో నిజం ఎంత? అనే ప్రశ్న ఆయనకి ఎదురైంది. అందుకు బీవీఎస్ రవి స్పందిస్తూ .. "రవితేజతో నాకు 20 ఏళ్ల నుంచి పరిచయం ఉంది. రెండు రోజులకొకసారి ఆయనతో ఫోన్లో మాట్లాడుతూ ఉంటాను. అంత చనువుగా ఉండే నాకే తెలియలేదంటే అది జరగలేదని అర్థం. బాలకృష్ణగారిని రవితేజ ఈ మధ్యలో మూడు నాలుగుసార్లు కలిశాడు. ఒకసారి వజ్రోత్సవం ఫంక్షన్ కీ .. ఒకసారి ఇద్దరూ షూటింగు కోసం యూరప్ వెళుతూ ఫ్లైట్ లో కలుసుకున్నారు. చిరంజీవి గారి 60 వ బర్త్ డే ఫంక్షన్ లో మరోసారి కలిశాడు.బాలకృష్ణ – రవితేజ మధ్య గొడవజరిగినట్టు 2004 లోనో .. 2005 లోనో చెప్పుకున్నారు. కానీ చిరంజీవి గారి ఫంక్షన్లో బాలకృష్ణ .. రవితేజ కలుసుకున్నది 2015లో. ఆ ఫంక్షన్లో మేమంతా కలిసి చాలా సేపు కబుర్లు చెప్పుకున్నాము. అప్పట్లో మీరన్నట్టుగా అక్కడ గొడవ జరిగితే ఇక్కడ ఈ వాతావరణం ఉండేది కాదు. మేము రవితేజ గారిని 'ఆహా' ప్రోగ్రామ్ కి పిలవాలని అనుకున్నప్పుడు ఆ విషయం లీకైంది. ఆ కార్యక్రమానికి రవితేజ రాడనీ .. బాలకృష్ణ రానీయడనీ .. ఒకవేళ వచ్చినా ఎపిసోడ్ పొడిపొడిగా ఉంటుందని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. కానీ నిజానికి రవితేజ ప్రస్తావన రాగానే 'రవికి నేను కాల్ చేయనా .. ఆయన నెంబర్ నా దగ్గర ఉంది?' అని బాలయ్య అన్నారు. రవితేజతో నేను ఈ ప్రోగ్రామ్ గురించి మాట్లాడాను. అప్పుడు ఆయన " నా షెడ్యూల్ చాలా టైట్ గా ఉంది. ఆదివారాలు పనిచేయకూడదని అనుకున్నాను. కానీ ఇప్పుడు పని చేయవలసి వస్తోంది" అన్నాడు. ఆయన రాకపోతే మళ్లీ అంతా వేరే రకంగా అనుకుంటారేమోనని నాకు అనిపించింది. అప్పుడు రవితేజ "బాలకృష్ణ గారు పిలిస్తే నేను తప్పకుండా రావలసిందే. అయితే ఎప్పుడు వస్తానేది నేను చెబుతాను .. ఆ అవకాశం ఇవ్వండి" అన్నాడు. అలా అనుకున్నట్టుగానే వచ్చాడు .. ఆ ఎపిసోడ్ చాలా బాగా వచ్చింది" అని చెప్పుకొచ్చాడు.

## ఆకట్టుకుంటున్న లైగర్ ఇసుక ఆర్ట్!




విజయ్ దేవరకొండ స్పోర్ట్స్ డ్రామా లైగర్, కాగా ఈ సినిమా టైటిల్ ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల నుండి విపరీతమైన స్పందన వస్తోంది. పైగా టీజర్ కూడా ఈ సినిమాపై అంచనాలను పెంచింది. ఇక సినిమా ప్రమోషనల్ కంటెంట్ కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుంది. కాగా సుప్రసిద్ధ సాండ్ ఆర్టిస్ట్ దశరథ్ మొహంతా ఒడిశాలో లైగర్ టైటిల్ ను ఇసుకలో ఒక ఆర్ట్ లా చెక్కాడు. అలాగే విజయ్ దేవరకొండ మరియు మైక్ టైసన్ ఫేస్ లను కూడా బాగా డిజైన్ చేశాడు. అందుకే ఈ ఆర్ట్ కి విజయ్ దేవరకొండ అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది.ఇక ఈ చిత్రాన్ని అన్ని దక్షిణ భాషలతో పాటు హిందీలో కూడా ఒకేసారి తెరకెక్కిస్తున్నారు. లైగర్ కథలో పాన్ ఇండియా అప్పీల్ ఉందని భావించిన కరణ్ జోహార్ కూడా పూరి, ఛార్మిలతో కలిసి ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామి అయ్యాడు. ఇక విజయ్ దేవరకొండ చాలా రోజుల నుంచి బాలీవుడ్ సినిమా చేయాలని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. మరి ఈ సినిమా విజయ్ దేవరకొండకు ఎలాంటి హిట్ ను ఇస్తుందో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com